సాక్షి 24|7

పశ్చిమగోదావరి

గురువారం 4-1-2018



సంప్రదాయం పేరుతో
వ్యాపారం

సంప్రదాయం పేరుతో నిర్వహిస్తున్న కోడి పందేలు నిర్వాహకుల పాలిట కల్పతరువుగా మారాయి. పండుగ నాలుగు రోజుల్లోనే కోట్లాది రూపాయలు గడిస్తున్న నిర్వాహకులు మిగిలిన సమయంలో అధికార పార్టీ కార్యక్రమాలకు చేయూత ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కోడిపందేలకు ప్రజాప్రతినిధులు అండగా నిలబడుతున్నారు.

- లాభసాటిగా కోడిపందేల నిర్వహణ
- రూ.కోట్లు గడిస్తున్న నిర్వాహకులు
- ప్రతి పందేనికి పది శాతం వసూలు
- అధికారపార్టీ కార్యక్రమాలకు చేయూత

సాక్షి ప్రతినిధి, ఏలూరు :

ఒకప్పుడు సంప్రదాయంగా నిర్వహించే కోడి పందేలు పోలీసుల దాడుల భయంతో అక్కడక్కడా జరుగుతూ వచ్చేవి. ఇప్పుడు కోడిపందేలను ఒక

మిగతా 2వ పేజీలో ▶

అమాంతం పెరిగిన రొయ్య పిల్ల ధర
వనామీ ధరలో సునామీ



- 20 పైసల నుంచి 70 పైసలకు
- పెట్టుబడి పెట్టలేక రైతుల ఆందోళన
- సీడ్ దొరక్క ఖాళీగా దర్శనమిస్తున్న చెరువులు

రొయ్య పిల్ల (సీడ్) ధర గణనీయంగా పెరిగింది. గతంలో ఒక్కో పిల్ల 20 పైసలకు లభ్యం కాగా ప్రస్తుతం 70 పైసలకు చేరింది. దీంతో పెట్టుబడులు పెరిగి రైతులు సతమతమవుతున్నారు.

భీమవరం :

వనామీ రొయ్య పిల్లల ఉత్పత్తికి అవసరమైన తల్లి రొయ్యలు అమెరికాలో ఫ్లోరిడా నుంచి ఇక్కడకు సరఫరా అవుతాయి. అక్కడ గత ఏడాది సంభవించిన తుఫాన్ కారణంగా తల్లి రొయ్యలు చనిపోవడంతో ఉత్పత్తి తగ్గింది. శీతాకాలం కావడం వల్ల సముద్రం నీటిలో ఉప్పుశాతం తగ్గడం వల్ల ఇక్కడి హేచరీల్లో రొయ్యల సీడ్ ఉత్పత్తి కూడా

మిగతా 2వ పేజీలో ▶

61 మంది ఉపాధ్యాయినులకు పూలే అవార్డులు

వివరాలు 7లో ▶



రాజు ది గ్రేట్

ఆదర్శప్రాయంగా నిలుస్తున్న పోతురాజు మాస్టారు

10లో ▶

'జన్మభూమి' రసాభాస

వివరాలు 11లో ▶

పింఛన్ కోసం వెళ్లి..



ఆగిన పేద గుండె



వెంకట్రావు మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు

కొవ్వూరు రూరల్:

పింఛన్ మంజూరైన రోజే ఓ పేద కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. చేతికి అందుతుందనుకున్న సాయం తీసుకోకుండానే ఓ వృద్ధ ప్రాణం గాలిలో కలిసిపోయింది. వృద్ధాప్య పింఛన్ కోసం ఐదేళ్లుగా నిరీక్షించిన ఆ పేదవాడు వాటిని తీసుకోకుండానే అనంత లోకాలకు చేరుకున్న విషాదకర సంఘటన కొవ్వూరు మండలం పెనకనమెట్ట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన పసలపూడి వెంకట్రావు(66)కు భార్య ప్రేమవతితో పాటు ఆరుగురు సంతానం. వారిలో ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో నలుగురు కుమారులకు, ఒక కుమార్తెకు వివాహం కాగా ఇంకా చిన్న కుమారుడు ఉపేంద్రకు వివాహం కావాల్సి ఉంది. ఈలోగా వెంకట్రావుకు

మిగతా 2వ పేజీలో ▶

పద్మశ్రీ టౌన్‌షిప్ డైరీ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ ఈశ్వరరావు

ఏలూరు టౌన్ : పద్మశ్రీ టౌన్‌షిప్ ప్రైవేటు లిమిటెడ్ ఏలూరు బ్రాంచి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ డైరీ, క్యాలెండర్‌ను ఏలూరు డీఎస్పీ కె.ఈశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. సంస్థ ఎం.డి. పి.శ్రీనివాసరావు, ఏలూరు బీఎం కెఎస్‌ఎన్ రాజు, మార్కెటింగ్ డీజీఎంలు డి.రాజేంద్రనాథ్, ఆర్.శేఖర్‌బాబు డీఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో 38 వెంచర్లు, 2 అపార్టమెంట్లు పూర్తి చేసి 14వ వసంతంలో అడుగుపెడుతోందని తెలిపారు.

పింఛన్ కోసం వెళ్లి.. ఆగిన పేద గుండె

▶ మొదటి పేజీ తరువాయి

వృద్ధాప్యం దరిచేరింది. ఈ క్రమంలో పింఛన్ కోసం పలుసార్లు దరఖాస్తు చేసుకున్నారు. ఆయనకు ప్రస్తుత జన్మభూమి కార్యక్రమంలో పింఛన్ మంజూరు అయ్యిందని, మంజూరు పత్రం తీసుకోవడానికి రావాలని పంచాయతీ నుంచి పిలుపు వచ్చింది. పత్రం కోసం జన్మభూమి సభకు హాజరై కూర్చున్న వెంకట్రావు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో సభలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలోని వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి, కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడానికి 108కు సమాచారం ఇచ్చారు. అయితే బంధువులు ఆటోలో అతనిని కొవ్వూరు తీసుకువెళుతుండగా మార్గం మధ్యలో ఎదురైన 108 సిబ్బంది పరీక్షించి వెంకట్రావు మరణించినట్టు ధ్రువీకరించారు. దీంతో బంధువులు మృతదేహాన్ని ఇంటికి తరలించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులు దుంఖసాగరంలో మునిగిపోయారు. చిన్నకొడుకు వివాహాన్ని కళ్లారా చూడాలని ఆశపడేవాడని ఇంతలోనే మృత్యువు కబళించిందని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వనామీ ధరలో సునామీ

▶ మొదటి పేజీ తరువాయి

తగ్గిపోతోంది. పై రెండు కారణాల వల్ల వనామీ రొయ్య పిల్ల ధర పెరిగిందని నిపుణులు చెబుతున్నారు.

సీడ్ ఉత్పత్తికి 60 లక్షల తల్లి రొయ్యలు అవసరం

రొయ్యల సీడ్ ఉత్పత్తిలో తల్లిరొయ్యలను అమెరికా, సింగపూర్ తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నా అత్యధికంగా అమెరికా నుంచే వస్తున్నాయని ఆక్వా రంగ నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలోని సుమారు 300 అధికారిక హేచరీలు, మరో 400 వరకు అనధికార హేచరీలు రొయ్య పిల్లలను ఉత్పత్తి చేస్తున్నాయి. సీడ్ ఉత్పత్తికి ఆడ, మగ రొయ్యలను దిగుమతి చేసుకుంటుండగా హేచరీల కెపాసిటీని బట్టి ఒక్కొక్క హేచరీలో సుమారు 8 వేలు (ఆడ,మగ) రొయ్యలను వేస్తారు. ఆరు నెలల వరకు వీటి నుంచి సీడ్ ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో సీడ్ ఉత్పత్తికి దాదాపు 60 లక్షల వరకు పెద్ద రొయ్యల అవసరం కాగా ప్రస్తుతం కేవలం 25 లక్షలకు మించి పెద్ద రొయ్యల లభ్యంకావడం లేదని హేచరీల యజమానులు చెబుతున్నారు. జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాలలో ఆక్వా సాగవుతోంది. ఇందులో సుమారు 90 వేల ఎకరాలలో రొయ్యలను పెంచుతున్నారు. గత ఏడాది రొయ్యల సాగు ఆశాజనకంగా ఉండడంతోపాటు మంచి ధర లభించడంతో ఎక్కువ మంది రైతులు సాగుకు సన్నద్ధమయ్యారు.

ఈ నేపథ్యంలో రొయ్య పిల్లల కొరత ఏర్పడి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. రొయ్యల సాగులో ఏటా మూడు పంటలు పండిస్తారు. డిసెంబర్, జనవరి నెలల్లో వేసే పంటలో మంచి దిగుబడులు వస్తుంటాయి. వేసవిలో నీటి కొరత, వర్షాకాలంలో అధిక వర్షాలు, వ్యాధులు కారణంగా రైతులకు ఆశించిన లాభాలు దక్కవు. అందువల్ల ప్రస్తుత సీజన్‌పైనే రైతులు దృష్టి కేంద్రీకరిస్తారు. మిగిలిన పంటల సమయంలో ఎకరాకు లక్ష పిల్లలు వేస్తే ప్రస్తుత సీజన్‌లో రెండు లక్షల పిల్లలను చెరువులో వేస్తారు. జిల్లాలోని రైతులు ఎక్కువగా నెల్లూరు, విశాఖపట్నం, తూర్పుగోదావరి తదితర ప్రాంతాల నుంచి పిల్లలను నేరుగా తీసుకువచ్చి చెరువుల్లో వేస్తుంటారు. కొంతమంది వ్యాపారులు అక్కడి నుంచి తెచ్చిన సీడ్‌ను స్థానికంగా ఉన్న చిన్న, చిన్న చెరువుల్లో వేసి 10 నుంచి 25 రోజులు వరకు పెంచి విక్రయిస్తుంటారు.

రొయ్య పిల్ల ధర పెరిగి సాగు భారమైంది



గతంలో 20 పైసలకు లభ్యమయ్యే పిల్లకు నేడు 70 పైసలు పెట్టుబడి పెట్టాల్సివస్తున్నది. దీంతో సాగు ప్రారంభ ఖర్చు భారీగా పెరిగింది. పంట దిగుబడి బాగా వస్తుందని ఆశించే సీజన్‌లో సీడ్ లభించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

– దిడ్ల సద్గుణరావు, వెంకటాపురం

నాణ్యమైన సీడ్‌ను ప్రభుత్వం సరఫరా చేయాలి



రాష్ట్రానికి అధిక ఆదాయం తెచ్చిపెడుతున్న రొయ్యల సాగు పట్ల ప్రభుత్వం ఉదాసీనవైఖరి అవలంబిస్తోంది. దీంతో రైతులు అనేక పర్యాయాలు నష్టపోతున్నారు. నాణ్యమైన సీడ్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తే రైతుల కష్టాలు, నష్టాలు తొలగుతాయి.

– బొల్లెంపల్లి శ్రీనివాసరావు, అండలూరు

కౌలు రైతులకు కోలుకోలేని దెబ్బ



రొయ్య పిల్లల ధరలు విపరీతంగా పెరగడం వల్ల చెరువులను ఖాళీగా పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేలాది రూపాయలు చెల్లించి లీజుకు తీసుకున్న చెరువులను ఖాళీగా ఉంచితే కౌలు రైతులకు తీరని నష్టమే. 70 పైసల వరకూ అమ్ముతున్న సీడు రూపాయికి చేరే అవకాశం ఉందని చెబుతున్నారు.

– బస్వాని గోవిందు, కొత్తపూసలమర్రు

సంప్రదాయం పేరుతో వ్యాపారం

▶ మొదటి పేజీ తరువాయి

ఈవెంట్ మేనేజ్‌మెంట్‌గా తయారు చేసేశారు. వీటి నిర్వహణ కోసం భారీగా వసూళ్లు చేయడంతో పాటు వచ్చిన వారికి ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు.

ఆదాయం ఇలా.. జిల్లాలో ముఖ్యంగా డెల్టాలో జరిగే పెద్ద బరులలో నిర్వాహకులకు ప్రతి పందెంపైనా పది శాతం కమీషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇక్కడ జరిగే ప్రతి పందెం ఐదు నుంచి పది లక్షల రూపాయల వరకూ ఉంటుంది. అంటే ఒక్క పందేనికే 50 వేల నుంచి లక్ష రూపాయల వరకూ నిర్వాహకునికి కమీషన్ దక్కుతుంది. ఈ విధంగా ప్రతి బరి నిర్వాహకుడికి పండగ నాలుగురోజులు కనీసం 50 లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకూ కమీషన్ (కేబుల్) రూపంలో దక్కుతుంది.

జూదానికి ప్రత్యేకం

ఇవి కాకుండా ఇక్కడ కోడి పందేలకన్నా ఎక్కువగా గుండాట, కోత ముక్క, లోన బయట వంటి జూదక్రీడలు జరుగుతాయి. ఇవి నిర్వహించుకునే వారు వేలం పాట పాడుకోవాల్సి ఉంటుంది. గుండాటకే 25 నుంచి 30 లక్షల రూపాయల వరకూ వస్తుందని సమాచారం. ఇవికాకుండా మిగిలిన ఆటలపై కూడా ఆదాయం వస్తుంది. అక్కడకి వచ్చే పందెంరాయుళ్లకు అందుబాటులో ఉండే చికెన్ పకోడిలూ, బిర్యానీ సెంటర్లకు కూడా బాగానే వసూలు చేస్తారు. ఇవికాకుండా బెల్ట్ షాపుకు అదనం. ఆ ఏరియాలో ఉండే మూడు నాలుగు షాపుల మధ్య పోటీ పెట్టి ఎవరు ఎక్కువ ఇస్తే వారికి బెల్ట్‌షాపు పెట్టుకుని మద్యం అమ్ముకునే అవకాశం నిర్వాహకులు కలగచేస్తారు. వీటితో పాటు అక్కడికి వచ్చే కార్లు, ద్విచక్రవాహనాలకు పార్కింగ్ ఫీజు ముక్కుపిండి వసూలు చేస్తారు.

ఆదాయంలో కొంత అధికార పార్టీకి

వచ్చిన ఆదాయంలో కొంత అధికార పార్టీ కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం, వారుచేసే ప్రతి కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను పిలవడం ద్వారా వారిని మంచి చేసుకుంటారు. వారి జన్మదిన వేడుకలకు అయ్యే ఖర్చు కూడా వీరే భరిస్తారని సమాచారం. ఇటీవల ఒక ప్రజాప్రతినిధి జన్మదినానికి కోడి పందేలు నిర్వహించి దానిపై వచ్చిన కమీషన్‌తో రెండువేల మందికి భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిసింది. దీంతో ప్రజాప్రతినిధులు కూడా వీరికి అండగా నిలబడుతున్నారు. ఒకపక్క కోడిపందేల పేరుతో జరుగుతున్న జూదం, ఇతర అసాంఘిక కార్యక్రమాలపై హైకోర్టు సీరియస్‌గా స్పందిస్తుంటే, ప్రజాప్రతినిధులు మాత్రం ఆ నాలుగురోజులు కోడిపందేలకు అడ్డు తగలవద్దంటూ పోలీసులకు ఆదేశాలు ఇస్తున్నారు. మంగళవారం జంగారెడ్డిగూడెంలో జరిగిన జన్మభూమిలో పాల్గొన్న ఎంపీ మాగంటి బాబు కోడిపందేలను అడ్డుకోవద్దంటూ అక్కడి సీఐకి మైక్‌లోనే ఆదేశాలు జారీ చేశారు.

తెల్లారిన బతుకులు

- ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- మృతుల్లో ఇద్దరు 'పశ్చిమ' వాసులు
- మరో ఆరుగురికి తీవ్రగాయాలు
- మృత్యువులా దూసుకొచ్చిన బొగ్గులారీ




శివరాత్రి గోపయ్య, సన్యాసిపేట కనకారావు మృతదేహాలు

అశ్వాపురం (ఖమ్మం): అశ్వాపురం మండలంలోని మొండికుంట, బీజీ కొత్తూరు గ్రామాల మధ్యనున్న కట్టు కాలువ వద్ద బుధవారం ఉదయం ఆరు గంటల సమయంలో ఘోర ప్రమాదం జరిగింది. మృత్యువులా దూసుకొచ్చిన బొగ్గు లారీ.. ఒక డ్రైవర్, ఇద్దరు కూలీల ప్రాణాలు తీసింది. అశ్వాపురం మండలంలో బీఎస్ఎన్ఎల్ కేబుల్ లైన్ పనులు జరుగుతున్నాయి. గుంటూరు నుంచి రెండు డీసీఎం వాహనాలు పైపుల లోడుతో వచ్చాయి. మణుగూరు–కొత్తగూడెం ప్రధాన రహదారి వెంబడి మొండికుంట వైపున ఆగాయి. పైపులను కూలీలు కిందికి దించుతున్నారు. సరిగ్గా అదే సమయంలో.. మణుగూరు నుంచి బొగ్గు లారీ వాయు వేగంతో దూసుకొచ్చింది. ఆ రెండు డీసీఎంలను వెనుక నుంచి ఢీకొంది. అవి అదుపుతప్పి ముందుకు వెళ్లాయి. వాటి టైర్ల కింద పడిపోవడంతో కూలీ శివరాత్రి గోపయ్య (45), డీసీఎం డ్రైవర్ తోడేటి భాగ్యారావు (25) అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన మరో కూలీ సన్యాసిపేట కనకారావు (46) ఆస్పత్రిలో ప్రాణాలొదిలాడు. తీవ్రంగా గాయపడిన మరో ఆరుగురు భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

బీఎస్ఎన్ఎల్ పనులకు వచ్చి..

బీఎస్ఎన్ఎల్ పైపులైన్ పనుల కోసమని పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం నుంచి 50 మంది కూలీల (వడ్డెరలు)ను నెల రోజుల క్రితం కాంట్రాక్టర్ తీసుకొచ్చారు. అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర, మొండికుంట, మణుగూరు మండల సాంబాయిగూడెంలో వీరు గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. ప్రస్తుతం అశ్వాపురం మండలంలో పనులు చేస్తున్నారు.

వేకువజాము నుంచి పనులు

బుధవారం వేకువజామున పైపులు వచ్చాయని చెప్పగానే కూలీలు మేల్కొని వెంటనే పనుల్లోకి దిగారు. నెల్లిపాకబంజర నుంచి పైపులను దింపుకుంటూ వచ్చారు. చివరిగా, మొండికుంట–బీజీ కొత్తూరు గ్రామాల మధ్యన కట్టుకాలువ వద్ద దింపుతున్నారు. ఈ సమయంలో మణుగూరు నుంచి కొత్తగూడెం వైపు బొగ్గు లారీ అతివేగంగా వచ్చి ఆగి ఉన్న రెండు డీసీఎంలను ఢీకొంది.

మృతుల్లో ఇద్దరు పశ్చిమ వాసులు

మృతుల్లో శివరాత్రి గోపయ్య (45)ది పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరుకాగా అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సన్యాసిపేట కనకారావు (43)ది పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం కాగా అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. డీసీఎం డ్రైవర్ తోడేటి భాగ్యారావు (25)ది గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం యలమందల గ్రామం.

క్షతగాత్రులంతా జంగారెడ్డిగూడెం వాసులు

జంగారెడ్డిగూడెంకు చెందిన శివరాత్రి రామచంద్రయ్య, శివరాత్రి శ్రీనివాస్, తురకా వెంకన్న, బెజవాడ రాజు, సంపంగి వెంకటేష్, ఒల్లెపు భద్రాజీకి తీవ్రగాయాలయ్యాయి. అశ్వాపురం సీఐ అల్లం నరేందర్, ఎస్సైలు ఎల్.రవీందర్, బి.రాజేశ్ ఆధ్వర్యంలో క్షతగాత్రులను భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబీకులు, బంధువులకు అప్పగించారు. మృతుల బంధువు వీరస్వామి ఫిర్యాదు మేరకు సీఐ నరేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి కారణమైన లారీ

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి



గుండుమోగుల సందీప్ మృతదేహం



అన్నవరం మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు



రాచర్లలో మృతిచెందిన గంగుల సాయి

- కాలువలో పడి ఇద్దరు
- బైక్ అదుపుతప్పి మరో యువకుడు

పెంటపాడు: పెంటపాడు మండలం దర్శిపర్రు–రాచర్ల గ్రామాల మధ్య జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు యువకులు మృతిచెందారు. కాలువలో పడి ఇద్దరు మృతిచెందగా బైక్ అదుపుతప్పి మరో యువకుడు కన్నుమూశాడు. మృతుల్లో ఇద్దరిది దర్శిపర్రు గ్రామం కాగా మరొకరిది తాడేపల్లిగూడెంలోని గొల్లగూడెం ప్రాంతం. పెంటపాడు పోలీసులు, మృతుల బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. దర్శిపర్రు గ్రామానికి చెందిన గుండుమోగుల సందీప్ (25), గుండుమోగుల అన్నవరం (23) స్నేహితులు. వీరిద్దరూ ఈనెల 1వ తేదీన బైక్‌పై బయటకు వెళ్లారు. రెండు రోజులు అయినా రాకపోవడంతో గ్రామస్తులు గాలిస్తుండగా బుధవారం దర్శిపర్రులో మిడ్‌లెవిల్ కాలువలో వారి మృతదేహాలు కొట్టుకువచ్చాయి. మృతదేహాలను బయటకు తీయించి పరిశీలించగా సందీప్, అన్నవరంగా వారి బంధువులు గుర్తించారు. వీరి బైక్ రాచర్ల వద్ద మిడ్‌లెవిల్ కాలువలో దొరికింది. పెంటపాడు ఎస్సై వాసంశెట్టి సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అదే రోజు అర్ధరాత్రి వీరిద్దరూ ప్రమాదవశాత్తూ కాలువలో పడి మృతి చెందినట్టుగా భావిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను తాడేపల్లిగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతులిద్దరూ వైఎస్సార్ సీపీ నేత గుండుమోగుల సాంబయ్యకు బంధువులు. ఈ సంఘటనతో దర్శిపర్రులో విషాదఛాయలు అలముకున్నాయి.

రాచర్ల వద్ద రోడ్డుప్రమాదం

రాచర్ల వద్ద బుధవారం జరిగిన రోడ్డుప్రమాదంలో మోటార్‌సైకిలిస్ట్ అక్కడికక్కడే మృతి చెందాడు. పెంటపాడు ఎస్సై వి.సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. తాడేపల్లిగూడెం గొల్లగూడెం ప్రాంతానికి చెందిన గంగుల సాయి (25) డైలీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. తాడేపల్లిగూడెం నుంచి స్నేహితులకు కలిసేందుకు రాచర్ల వస్తుండగా ప్రమాదవశాత్తూ బైక్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో సాయి తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. ఏఎస్సై కొప్పిశెట్టి సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను ఈనెల 8న సీఎం చంద్రబాబు పరిశీలించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను కలెక్టర్ కె.భాస్కర్, ఎస్పీ ఎం.రవిప్రకాష్ బుధవారం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతం వద్ద పరిశీలించారు. బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. పోలవరం డీఎస్పీ ఏటీవీ రవికుమార్, స్పెషల్‌బ్రాంచి డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్సై కె.శ్రీహరిరావు ఉన్నారు.

ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో గట్టి నిఘా: ఎస్పీ

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో గట్టి నిఘా ఏర్పాటుచేశామని ఎస్పీ ఎం.రవిప్రకాష్ తెలిపారు. పోలవరం డీఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని పోలవరం, బుట్టాయగూడెం, వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి తదితర ప్రాంతాల్లో స్పెషల్ పార్టీతో ప్రత్యేక కూంబింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రాజెక్టు ప్రాంతంలో రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, త్వరలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిర్వాసిత గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరుస్తున్నామన్నారు. హైకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 600 కేసులు నమోదు చేశామన్నారు.

మృతుడి ఆచూకీ గుర్తింపు

ఏలూరు టౌన్: ఏలూరు బావిశెట్టివారిపేట కోడేలు రోడ్డులో ఈనెల 1న వన్‌టౌన్ పోలీసులు గుర్తించిన మృతుడి వివరాలు లభించాయి. మృతుడు ఆకివీడుకి చెందిన బంకి నర్సింహులు (42)గా గుర్తించారు. నర్సింహులుకు భార్య, కుమార్తె ఉన్నారు. మృతుడు ముఠా కూలీగా పనిచేసేవాడు. అతడిని గతనెల 24న అనారోగ్య కారణంగా ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. రెండు రోజుల తర్వాత నర్సింహులు ఆస్పత్రి నుంచి బయటకు వెళ్లిపోయాడు. అదే సమయంలో తన భర్త కనిపించడం లేదని మృతుడి భార్య టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అనంతరం ఈనెల 1న నర్సింహులు రోడ్డుపక్కన మృతిచెంది కనిపించాడు. సమాచారం తెలుసుకుని మృతుని బంధువులు రావడంతో వారికి పోలీసులు మృతదేహాన్ని అప్పగించారు.

రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు రైల్వేస్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఆచంట మండలం వల్లూరు గ్రామం కాసా వారిపాలెంకు చెందిన మట్టా మణికంఠ (22) నరసాపురం వెళ్లే మార్గంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి జేబులో తల్లిదండ్రులను క్షమించాలని కోరుతూ రాసిన లేఖ ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే ఎస్సై ప్రసాదరావు చెప్పారు.

అంతర్ జిల్లా నేరస్తుల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు, చిత్రంలో నిందితులు స్వాధీనం చేసుకున్న సొత్తు

ఆకివీడు: అంతర్ జిల్లా నేరస్తులను ఆకివీడు పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఎస్సై కె.సుధాకరరెడ్డి వివరాలు వెల్లడించారు. ఆకివీడు మండలం దుంపగడపకి చెందిన పులవర్తి లీలా సాయిగుప్త, ఆకివీడు వెలంపేటకు చెందిన బొల్లా అభిరామ్ వ్యసనాలకు బానిసై చోరీలకు పాల్పడుతున్నారు. తాళం వేసిన ఇళ్ల లక్ష్యంగా తెగబడుతున్నారు. ఏడాదిగా గుంటూరు జిల్లా తాడేపల్లి, విజయవాడ, సత్యనారాయణపురం, మాచవరం, కృష్ణా జిల్లా వీరవల్లి, పశ్చిమగోదావరి జిల్లా పెదపాడు, ఉండి, పాలకోడేరు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. చోరీ చేసిన సొత్తులో బంగారు ఆభరణాలను విజయవాడ, ఆకివీడులోని మణప్పురం సంస్థల్లో తాకట్టు పెట్టారు. కొన్ని ఆభరణాలు, వెండి వస్తువులు దుంపగడపలోని గుప్త తల్లి భాగ్యవెంకటలక్ష్మి ఇంట్లో దాచిపెట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం చోరీ సొత్తును బైక్‌పై భీమవరంలో విక్రయించేందుకు తీసుకువెళుతుండగా భీమవరం రూరల్ సీఐ నాగరాజుకు అందిన సమాచారం మేరకు పాలకోడేరు ఎస్సై వెంకటేశ్వరరావుతో పాటు తానూ సిబ్బంది కలిసి గొల్లలకోడేరు సెంటర్‌లో తనిఖీలు చేస్తుండగా నిందితులు పట్టుబడ్డారన్నారు. వీరిద్దరూ 11 కేసుల్లో నిందితులుగా ఉన్నారని చెప్పారు. వీరి నుంచి 25 కాసుల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నామన్నారు.

ట్రాక్టర్ ప్రమాదంపై కేసు నమోదు

పోలవరం రూరల్: ట్రాక్టర్ ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేసినట్టు ఎస్సై కె.శ్రీహరిరావు తెలిపారు. మడకం సురేష్‌బాబు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశామన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్టు ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. కాగా మెత్తాపుకోట గ్రామ సమీపంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందిన కొవ్వాసు రామయ్య (45) మృతదేహానికి బుధవారం ఉదయం వైద్యాధికారి జీవీ సుధాకర్ పోస్టుమార్టం నిర్వహించారు. సంఘటనా స్థలాన్ని పోలవరం ఎస్సై కె.శ్రీహరిరావు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్టు చెప్పారు. మడకం లక్ష్మికి నడుముపై తీవ్రగాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి వైద్యశాలకు తరలించారు. తహసీల్దార్ సీహెచ్ రవికుమార్ బాధితులను పరామర్శించి పండ్లు అందజేశారు. జెడ్పీటీసీ కుంజం సుభాషిణి బాధితులను పరామర్శించారు.

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

క్రియ.. పిల్లల పండుగ

- రాష్ట్రస్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీలు
- ఈ నెల 27, 28 తేదీల్లో కాకినాడ జేఎన్‌టీయూ వేదికగా
- సహ పాఠ్యాంశాల్లో ప్రతిభగల విద్యార్థులకు అవకాశం



నిడమర్రు : విద్యార్థి చదువుతోపాటు సహ పాఠ్యాం శాల్లో, ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రతిభ కబరిచే వారిని ప్రోత్సహించేందుకే లక్ష్యంగా క్రియ సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా 'క్రియ'.. పిల్లల పండుగ నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జనవరి 27, 28 తేదీల్లో కాకినాడ జేఎన్‌టీ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ కార్యదర్శి ఎస్‌ఎస్‌ఆర్ జగన్నాథరావు తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రస్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 23వ తేదీలోపు వారి వివరాలు ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ /ప్రైవేటు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చన్నారు. ఆ వివరాలు, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, నిబంధనలు గురించి నిడమర్రు ఎంఈవో వంగ పండు నర్సింహమూర్తి తెలిపారు.

మూడు విభాగాల్లో.. ఈ పోటీలు మూడు విభాగాల్లో నిర్వహిస్తారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులు సబ్ జూనియర్స్‌గా, 6, 7వ తరగతులు జూనియర్స్‌గా, 8,9,10వ తరగతి విద్యార్థులు సీనియర్ విభాగాలుగా పరిగణిస్తారు. అంశం, కాల వ్యవధి, నిబంధనల వివరాలు ఇలా ఉంటాయి.

పోటీల నిబంధనలు ఇలా..

- ఈ పోటీలకు ఎటువంటి ప్రవేశ రుసుం చెల్లించాల్సిన అవసరంలేదు. ఇతర రాష్ట్రాల లోని తెలుగు విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొనవచ్చు.
- పోటీలకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం, భోజన ఏర్పాట్లు ఉన్నాయి. అలానే దూరప్రాంతాల నుంచి వచ్చేవారికి వసతి ఏర్పాటు ఉంది.
- పోటీలవారీగా పిల్లల సంఖ్యను, పాఠశాల వివరాలను ఈ నెల 23వ తేదీలోపు వెబ్‌సైట్ లో నమోదు చేసుకోవాలి.
- సినిమా పాటలు, సినీ సంబంధిత నృత్యాలు అనుమతించబడవు.

డిబేట్ అంశాలు :
అభివృద్ధి-పర్యావరణం, డబ్బుతో ఆనందం వస్తుందా..?, తెలివితేటలు-కష్టించే తత్వం, రిజర్వేషన్స్, వీటిలో ఒకదానిపై అనుకూలంగా గాని, ప్రతికూలంగా గాని రాత పరీక్ష రాయాలి. ఎంపికైన గ్రూపులు అదే అంశంపై మాట్లాడాలి.

- ప్రతీ పోటీకి, ప్రతీ విభాగంలోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతోపాటు రెండు ప్రోత్సాహక బహుమతులు ఉంటాయి
- నిబంధనలు, ఫలితాల విషయంలో నిర్వాహకులదే తుది నిర్ణయం
- పిల్లలతో పాటు ఉపాధ్యాయులు గాని, వారి తల్లి దండ్రులు గానీ రావాలి
- మట్టితో బొమ్మలు చేయటం, రంగులు వినియోగించరాదు
- రాత పరీక్షకు హాజరయ్యేవారు అట్టను ఎవరికి వారే తెచ్చుకోవాలి

మరిన్ని వివరాలకు
www.kriyanine.org వెబ్‌సైట్‌ను సందర్శించి, ఈ నెల 23లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. సెల్ నంబరు 83400 67789 /81849 25454/72888 22599 సంప్రదించవచ్చు.

పోటీల వివరాలు ఇలా..

అంశం	వ్యవధి (నిమిషాలు)	నియమాలు
లఘు నాటికలు	30	రికార్డు సంభాషణలు అనుమతించబడవు
నృత్యం-గ్రూపు గ్రూపు	7	శాస్త్రీయ/ జానపద నృత్యాలు
పాటలు-వ్యక్తిగతం గ్రూపు	4	లలిత/ జానపద పాటలు
పోస్టర్ ప్రజంటేషన్	3	స్వచ్ఛభారత్, పర్యావరణం
సైన్సు ప్రయోగాలు	3	ప్రయోగం చేసి వివరించాలి
తెలుగులో మాట్లాడటం	2	ఇచ్చిన అంశంపై తెలుగులో మాట్లాడాలి
విచిత్ర వేషధారణ	2	సంభాషణలు అనుమతించరు
వాద్య సంగీతం	5	రాగం/తాళం ప్రధానం
క్విజ్-గ్రూప్ (ఇద్దరు)	30	రాత పరీక్ష, మౌఖికం
లఘు చిత్ర సమీక్ష	3	చూపించిన లఘు చిత్రపై సమీక్ష రాయాలి
కథా రచన	60	అంశం అప్పుడు ప్రకటిస్తారు
మ్యాప్	30	భారత్ మ్యాప్ ఇస్తారు
అంతర్జాలంలో అన్వేషణ	30	జవాబులు స్మార్ట్‌ఫోన్‌లో వెతికిరాయాలి
కథ చెప్పడం	5	కథ చెప్పే విధానానికి ప్రాధాన్యత ఇవ్వబడును
ప్రాజెక్టు పని	3	ముందుగా తయారు చేసుకుని తేవాలి
చిత్రలేఖనం	60	షీట్ ఇస్తారు, అంశం అక్కడ ప్రకటిస్తారు
దస్తూరి	30	తెలుగులో ఇచ్చిన పేరా చూసి రాయాలి
సృజనాత్మక వస్తువులు	60	తక్కువ ఖర్చుతో అక్కడే తయారుచేయాలి
ఏకపాత్రాభినయం	5	రికార్డు చేయబడిన సంభాషణులు వద్దు
మట్టితో బొమ్మలు చేయడం	60	అంశం అప్పటికప్పుడు ప్రకటిస్తారు

ఏలూరు వాతావరణం

గరిష్టం : 30.3 | కనిష్టం : 19.4

నేడు : ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదకరం. రాత్రి ఆకాశం నిర్మలం
గరిష్టం 30 డి.సె. కనిష్టం 19 డి.సె.

రేపు: పిల్ల గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదం. రాత్రి ఆకాశం నిర్మలం.
గరిష్టం 30 డి.సె. కనిష్టం 19 డి.సె.

శనివారం : పిల్ల గాలులు వీస్తాయి. పాక్షికంగా మేఘావృతం. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదం. రాత్రి ఆకాశం నిర్మలం.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 20 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.
సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్ర దీపాలంకరణ	–240ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–150ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–200ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

రైల్వే సమాచారం

నిడదవోలు స్టేషన్

విశాఖపట్టణం వైపు..

నంబర్	పేరు	సమయం	నంబర్	పేరు	సమయం
12728	గోదావరి	00.58	13352	బొకారో	09.18
57229	ఎంటీఎం విశాఖ	01.50	57225	విజయవాడ-విశాఖ	11.24
57264	నరసాపూర్	01.50	17239	సింహాద్రి	12.35
17016	విశాఖ	02.32	11019	కోణార్క్	16.00
17209	శేషాద్రి	04.42	57321	భీమవరం-రాజమండ్రి	16.07
12738	గౌతమి	04.58	17205	సీసీటి మన్‌మాడ్	17.18
17643	సర్కార్	06.50	57257	తిరుపతి-కాకినాడ	17.20
12718	రత్నాచల్	07.41	18646	ఈస్ట్ కోస్ట్	18.36
67300	విజయవాడ-రాజమండ్రి	08.00	57231	విజయవాడ-కాకినాడ	19.47
12840	హౌరా	08.23	67261	విజయవాడ-రాజమండ్రి	21.07
18464	ప్రశాంతి	08.35	77241	భీమవరం-రాజమండ్రి	22.15
12862	దక్షిణ్ లింక్	08.43	17480	తిరుపతి-పూరి	23.09
77237	భీమవరం-రాజమండ్రి	09.00	17482	తిరుపతి- ఎస్ఎస్‌పి	23.09
			57271	రాయ్‌గఢ్	23.55

విజయవాడ వైపు..

నంబర్	పేరు	సమయం	నంబర్	పేరు	సమయం
11020	కోణార్క్	02.16	57226	విశాఖ-విజయవాడ	14.17
57276	పీజీడీఎ-విజయవాడ	03.00	12717	రత్నాచల్	16.02
67262	రాజమండ్రి- విజయవాడ	04.23	18463	ప్రశాంతి	16.40
57232	కాకినాడ-విజయవాడ	06.49	17488	తిరుమల ఎక్స్‌ప్రెస్	17.41
17206	కాకినాడ- సీసీటి మన్మాడ్	07.40	67299	రాజమండ్రి-విజయవాడ	17.56
18645	ఈస్ట్‌కోస్ట్	08.37	12839	హౌరా-చెన్నై	17.58
57258	తిరుపతి పాసింజర్	09.57	12861	లింక్ ఎక్స్‌ప్రెస్	18.42
17240	సింహాద్రి	11.07	12727	గోదావరి	21.00
13351	డిహెచ్‌ఎన్ అలెప్పీ	13.20	12737	గౌతమి	22.07

భీమవరం వైపు..

నంబర్	పేరు	సమయం	నంబర్	పేరు	సమయం
55230	విశాఖ-మచిలీపట్నం	00.45	17242	లింక్ ఎక్స్‌ప్రెస్	12.30
57265	విశాఖ- నర్సపూర్	00.45	77238	రాజమండ్రి- భీమవరం	13.07
17479	పూరి – తిరుపతి	04.00	17644	సర్కార్ ఎక్స్‌ప్రెస్	16.25
17481	బీఎస్‌పి తిరుపతి	04.00	77240	నిడదవోలు-భీమవరం	18.25
77242	రాజమండ్రి- భీమవరం	05.20	17210	శేషాద్రి	19.11
77266	నిడదవోలు-భీమవరం	07.30	17015	విశాఖ ఎక్స్‌ప్రెస్	20.34
57322	రాజమండ్రి-నరసాపురం	08.52	77244	నిడదవోలు-భీమవరం	21.45

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యేసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్



బంగారం (10 గ్రాములు)
(నరసాపురం)
24 క్యారెట్లు రూ. 29,880
22 క్యారెట్లు రూ. 27,980
వెండి(కిలో) రూ. 38,815

కొబ్బరి (పాలకొల్లు)
(వెయ్యింటికి)
పాతకాయ రూ. 11,000
కొత్తకాయ రూ. 9,600

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



శాశ్వత ఎత్తిపోతల ఏర్పాటు చేయండి

పెనుగొండ:

సాగులో నీటి ఎద్దడి నివారణకు దొంగరావిపాలెం వద్ద శాశ్వత ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకుడు, మాజీ శాసన సభ్యుడు దిగుబాటి రాజగోపాల్ డిమాండ్ చేశారు. గోదావరి నదిపై దొంగరావిపాలెం వద్ద శాశ్వత ఎత్తిపోతల పథకం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో యలమంచిలి మండలం ఏనుగువాని లంక నుంచి ప్రారంభించిన ప్రచార జాత బుధవారం దొంగరావిపాలెం చేరుకుంది. గోదావరి తీరంలో ఉన్న పెనుగొండ, ఆచంట, పోడూరు, యలమంచిలి మండలాల రైతులు రెండో పంటకు సన్నద్ధం కాగా సాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముందస్తు సాగు చేయాలని మార్చి నెలాఖరు నాటికి దాళ్వా పంట మాసూళ్లు పూర్తవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులపై ఒత్తిడి తెస్తున్నా, డిసెంబర్ పూర్తయ్యి జనవరి వచ్చినా నారుమళ్లు ఇప్పటికీ పూర్తిగా వేసుకోలేకపోయారన్నారు. నారుమళ్లు పూర్తి కాకుండానే వంతుల వారీగా నీరు సరఫర చేస్తామని, వరి పంటకు ఇబ్బందులు లేకుండా చేస్తామంటూ ప్రభుత్వం ఆర్భాటపు వాగ్దాదాలు గుప్పిస్తోందన్నారు. గోదావరిలో నీటి మట్టం పడిపోయినందున సీలేరు నుంచి గోదావరికి నీటిని తీసుకువస్తామంటూ నమ్మబలుకుతున్నారని, వీటిని నమ్మే స్థితిలో రైతులు లేరన్నారు. నీటి ఎద్దడిని తుట్టకోవడానికి దొంగరావిపాలెంవద్ద ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయటమే పరిష్కారమన్నారు. దీని వలన నాలగు మండలాల్లోని 30 వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. అయితే దీనిని అమలు చేయడానికి పాలకులు వెనుకంజ వేస్తున్నారని విమర్శించారు. ఆర్భాటపు ప్రకటనలు తప్ప రైతు శ్రేయస్సు కోసం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దొంగరావిపాలెం వద్ద ఎత్తిపోతల పథకాన్ని తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి కేతా గోపాలన్ మాట్లాడుతూ రైతులతో కలిసి ఐక్య పోరాటం ద్వారా దొంగరావిపాలెం వద్ద శాశ్వత ఎత్తిపోతల పథకం సాధిస్తామన్నారు. సీపీఎం నాయకులు ఉలవల రామమూర్తి, పిల్లి ప్రసాద్, కేతా సూర్రావు, గుర్రాల సత్యనారాయణ, ఆకుల హరేరాం, జవ్వాది శ్రీనివాస్ పాల్గొన్నారు.



దొంగరావిపాలెం తాత్కాలిక ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న సీపీఎం బృందం

ఆచంటలో ప్రచారజాత



ఆచంట కచేరి సెంటర్లో సీపీఎం ప్రచార జాతలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్

ఆచంట: దొంగరావిపాలెం వద్ద గోదావరి బ్యాంకు కెనాల్‌పై శాశ్వత ప్రాతిపదికన ఎత్తిపోతల పథకం తక్షణమే నిర్మించాలని సీపీఎం మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాశ్వత ఎత్తిపోతల పథకం నిర్మించాలని కోరుతూ బుధవారం ఆచంటలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రచార జాత నిర్వహించారు. స్థానిక కచేరి సెంటరులో రాజగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాంకు కెనాల్‌లో అందుబాటులో ఉన్న నీరు వ్యవసాయ అవసరాలు తీర్చలేదని అన్నారు. ప్రభుత్వం ముందస్తు దాళ్వా సాగు చేయండని విస్తృత ప్రచారం చేసి రైతులకు సాగునీరు అందించడంలో విఫలమైందన్నారు. నేటికీ ఆచంట, యలమంచిలి మండలాల్లోని అనేక గ్రామాల్లో దమ్ములు కూడా చేయని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దాళ్వాకు పూర్తి స్థాయిలో సాగునీరు అందిస్తామని గొప్పలు చెప్పుకొస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ, పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు మాటలు రైతులు నమ్మే పరిస్థితులు లేవన్నారు. బ్యాంకు కెనాల్ ఆధునికీకరణ పనులు చేస్తే తప్ప కాలువ పరిధిలోని 40 వేల ఎకరాల ఆయకట్టు సాగునీటి సమస్యలు పరిష్కారం కావని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం నిజంగా రైతుల క్షేమం కోరితే దొంగరావిపాలెం వద్ద బ్యాంకు కెనాల్‌పై శాశ్వత ఎత్తిపోతల పథకం నిర్మించాలని రాజగోపాల్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కేతా గోపాలన్, రైతు సంఘం జిల్లా నాయకులు ఆకుల హరేరామ్, నాయకులు వలవల శ్రీరామూర్తి, కేతా సూర్యారావు, మండల పార్టీ కార్యదర్శి బండి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు చింతగింజలవారి వీధిలో వైసీపీ రచ్చబండ

పెనుగొండ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పెనుగొండ చింతగింజలవారి వీధిలో గడప గడపకూ వైఎస్సార్, రచ్చబండ, పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పార్టీ మండల కన్వీనర్ దంపనబోయిన బాబూరావు, పట్టణ అధ్యక్షుడు తిరుపతి వెంకటేశ్వరరావు పెదకాపు తెలిపారు. మధ్యాహ్నం 4 గంటల నుంచి పార్టీ ఆచంట నియోజకవర్గ కన్వీనర్ కవురు శ్రీనివాసు ఆధ్వర్యంలో జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముప్పాలకు సతీ వియోగం





వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ముప్పాల వెంకటేశ్వరరావును పరామర్శించిన వైఎస్సార్ సీపీ నాయకులు, ముప్పాల ప్రమీల (ఇన్ సెట్లో)

ఆచంట: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, వల్లూరు మాజీ సర్పంచ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ముప్పాల వెంకటేశ్వరరావు భార్య ప్రమీల (55) మంగళవారం రాత్రి మృతిచెందారు. ఆమె కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం వల్లూరులో నిర్వహించిన అంతిమ యాత్రలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ నరసాపురం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు, ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాసు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లెం ఆనంద ప్రకాష్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వైట్ల కిషోర్‌కుమార్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మేడపాటి చంద్రమౌళీశ్వరరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సుంకర సీతారామ్, పార్టీ నాయకులు దాట్ల త్రిమూర్తిరాజు, అల్లం బులిరెడ్డి, మట్టా ఆనందకుమార్, డి.బాబూరావు, దేవిరెడ్డి రాంబాబు, కామన హరిబాబు, నెక్కంటి సత్యనారాయణ, మొనవర్తి రామారావు, నార్గన శ్రీనివాసు, అరిగెల సురేష్, కోట వెంకటేశ్వరరావు తదితరులు వెంకటేశ్వరరావును పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పంట కాలువ పరిశీలన

పోడూరు: ఎమ్మెల్యే రామానాయుడు బుధవారం వేడంగిపాలెం, జిన్నూరుపాలెం గ్రామాల్లో జిన్నూరు చానల్ వెంబడి పర్యటించి సాగునీటి సమస్యను పరిశీలించారు. తమ పొలాలకు నీరందక నారుమళ్లు వేయలేకపోయామని, దమ్ములు చేయలేకపోతున్నామని పలువురు రైతులు ఎమ్మెల్యే వద్ద వాపోయారు. గోదావరిలో నీటి మట్టం తక్కువగా ఉన్నా చేలన్నింటికీ సాగు నీరందించి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోండి

పెనుగొండ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పెనుగొండ సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి అన్నారు. జన్మభూమి గ్రామ సభల్లో భాగంగా బుధవారం ఆరోగ్యం ఆనందంపై చంద్రబాబు ఉపన్యాసాన్ని వినిపించారు. ఆరోగ్య రంగంలో సాధించిన విజయాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆత్మగౌరవం కాపాడుకోవాలి



వడలిలో ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని వడలి సర్పంచ్ పీతల మంజుల కోరారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా బుధవారం వడలి పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ నిర్వహించారు. చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో తహసీల్దారు బొడ్డు శ్రీనివాసరావు, గణపతినీడి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సత్తి శ్రీనివాసరెడ్డి, వడలి జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలంటూ ప్రచారం

ఆచంట: ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఆచంటకు చెందిన ఎమ్వీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు బుధవారం పెనుమంచిలి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. జన్మభూమి–మన ఊరు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి బహిరంగ మలవిసర్జన వల్ల వచ్చే అనర్థాలు, ఆరోగ్య సూత్రాలను ప్రజలకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు, లైబ్రేరియన్ డి.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాడి-పంట

సుస్థిర సేద్యం.. సేంద్రియం

ఆకివీడు :

సేంద్రియ సాగుతో చీడపీడలు దూరం కావడంతోపాటు మంచి లాభాలు సాధించవచ్చని సేంద్రియ ద్రావణం స్వచ్ఛంద ప్రచారకర్త, కన్సల్టెంట్ దాట్ల బలరామరాజు చెప్పారు. మండలంలోని చెరుకుమిల్లి, ఆకివీడులో సేంద్రియ ద్రావణం తయారీ, పిచికారీపై ఆయన ఇటీవల రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన చెప్పిన వివరాలు ఆయన మాటల్లోనే..



డీ కంపోజర్ మిశ్రమాన్ని కలుపుతున్న చెరుకుమిల్లి రైతు ఇ.ప్రభాకరరావు, కన్సల్‌టెంట్ దాట్ల బలరామరాజు

కేంద్రం ప్రోత్సాహం

సేంద్రియ ఎరువుల వాడకాన్ని కేంద్రం ప్రోత్సహిస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం జాతీయ సేంద్రియ పరిశోధనా కేంద్రం (ఎన్‌సీఓఎఫ్) ఏర్పాటు చేసింది. ఈ కేంద్రంలో ఆవు పేడ నుంచి వేస్ట్ డీ కంపోజర్ ద్రావణం తయారవుతోంది. ఈ ద్రావణాన్ని రైతులకు ఉచితంగా పార్శిళ్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. రూ.20 చెల్లిస్తే ఒక గ్రామానికి సరిపడే ద్రావణం పంపిస్తారు. పాలేకర్ సిద్ధాంతం ప్రకారం దీనిని శాస్త్రవేత్తలు తయారు చేశారు. జీవామృతానికి ప్రత్యామ్నాయం గా దీనిని వాడొచ్చు. అన్ని రకాల పంటలకూ వినియోగించవచ్చు.

ఇలా వాడాలి

డీ కంపోజర్ ద్రావణాన్ని 10 లీటర్లు తీసుకుని 90 లీటర్ల నీటిలో కలిపి, కేజీ బెల్లంను పానకంగా చేసి కలపాలి. ఎకరం వరి సాగుకు 200 లీటర్ల ద్రావణాన్ని నెలకు రెండు సార్లు పిచికారీ చేయాలి. దీనిలో 10 లీటర్ల ద్రావణాన్ని నిల్వ ఉంచడం ద్వారా మళ్లీ పైవిధంగా ద్రావణాన్ని తయారు చేసుకోవచ్చు. మజ్జిగ తోడుతో పెరుగు తయారవుతున్నట్టే డీ కంపోజర్‌ను తయారు చేసుకోవచ్చు.

చీడ పీడలకు దూరం

డీకంపోజర్ ద్రావణం వాడకం వల్ల చీడపీడలు దూరమవుతాయి. దోమ, తెగుళ్లు ఆశించవు. వ్యర్థాల్ని సులభంగా శుద్ధి చేస్తుంది.

దమ్ములో వినియోగిస్తున్నా

వేస్టు డీ కంపోజర్ ద్రావణాన్ని రబీ సాగు దమ్ముల్లో వినియోగిస్తున్నా. ఈ ద్రావణాన్ని మామిడి, దానిమ్మ చెట్టుకు వినియోగించాం. చీడ పీడలు లేకుండా కాపు ఉంది.

– ఇ.ప్రభాకరరావు, మాజీ సైనికోద్యోగి, చెరుకుమిల్లి

ఓట్లేసి ప్రజలు సిగ్గుపడుతున్నారు

తణుకు : అబద్ధపు హామీలు, తప్పుడు వాగ్దానాలతో గద్దెనెక్కినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిగ్గుపడాలని, తప్పుడు హామీలు నమ్మి ఓట్లు వేసినందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రజలు సిగ్గుపడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజకీయ సలహా మండలి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే కారుమూరి వెంకటనాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. తనకు ఓట్లు వేయకుంటే రాష్ట్ర ప్రజలు సిగ్గుపడాలని చంద్రబాబు మాట్లాడటం ఆయన అహంకారానికి పరాకాష్ట అని విమర్శించారు. నాలుగేళ్లుగా రాష్ట్రాన్ని దోచుకుంటున్న ఆయన్ను చూసి రాష్ట్రమే సిగ్గుపడుతోందని ఎద్దేవా చేశారు. డ్వాక్రా మహిళలను, రైతులను మోసం చేసి.. బాబు వస్తే జాబు వస్తుందని యువతను నమ్మించి నట్టేట ముంచిన చంద్రబాబు ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయి రాష్ట్రం పరువు తీసినందుకు.. సంతలో పశువుల్లా వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి వారిలో నలుగురికి మంత్రి పదవులిచ్చి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినందుకు చంద్రబాబు సిగ్గుపడాలని ధ్వజమెత్తారు.



సీఎం వ్యాఖ్యలపై కారుమూరి ధ్వజం

గత నాలుగు విడతల్లో జరిగిన జన్మభూమి సభల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలను బుట్టదాఖలు చేసి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మరోసారి కార్యక్రమం నిర్వహిస్తున్నారని కారుమూరి ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇసుక, మట్టి దోపిడీ చేస్తూ ధాన్యం కొనుగోళ్లలో కమీషన్లు దండుకుంటున్నారని కారుమూరి విమర్శించారు.

8న ముఖ్యమంత్రి పర్యటన : కలెక్టర్

ఏలూరు (మెట్రో): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 8న ఉదయం పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. అనంతరం తాళ్లపూడిలో జన్మభూమి గ్రామసభలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యక్రమాల జయప్రదం చేసేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కాటంనేని భాస్కర్ కోరారు. స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం రాత్రి ప్రాధాన్య రంగాల అధికారులతో కలెక్టర్ భాస్కర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు. సీఎం సభకు భారీగా జనసమీకరణ చేయాలని, ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో అదనపు జేసీ ఎంహెచ్ షరీఫ్, ప్రాధాన్య రంగాల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ధరలు

చేపలు (భీమవరం) (కేజీ రూ.)

శీలావతి–105 కట్ల–105

వనామీ రొయ్యలు (భీమవరం)

30 కౌంటు 430, 40 కౌంటు 375
50 కౌంటు 345, 60 కౌంటు 315
70 కౌంటు 300, 80 కౌంటు 280
90 కౌంటు 260, 100 కౌంటు 240

నిమ్మకాయలు (ఏలూరు)

గరిష్టం : 1800 కనిష్టం : 1400
సగటు : 1000

వైద్యుల మెడపై ఎన్‌ఎంసీ కత్తి

- ఎంసీఐ స్థానంలో ఎన్‌ఎంసీ ఏర్పాటుకు కసరత్తు
- స్వతంత్రత కోల్పోతామంటున్న వైద్యులు
- జిల్లావ్యాప్తంగా ఆందోళనలు

తణుకు: ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ)ను రద్దు చేసి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ) బిల్లును కేంద్ర ప్రభుత్వం స్టాండింగ్ కమిటీకి పంపడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ చట్టం కార్యరూపం దాల్చితే నేషనల్ కమిషన్‌కు చైర్మన్ తోపాటు సభ్యులను ప్రభుత్వమే నామినేట్ చేస్తుంది. ఈ బిల్లు ద్వారా గ్రాడ్యుయేషన్ వైద్య విద్యకు ఒక బోర్డు, పీజీ వైద్యవిద్యకు మరో బోర్డు వైద్య విద్యాసంస్థల గుర్తింపు, సమీక్షలకు మరో బోర్డు, వైద్యుల రిజిస్ట్రేషన్‌కు వేరొక బోర్డు ఇలా వేర్వేరుగా ఏర్పాటవుతాయి. అయితే కేంద్రం ప్రతిపాదిస్తున్న నేషనల్ మెడికల్ కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించలేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు కాని వారితో మొత్తం కమిషన్‌ను ఏర్పాటు చేసే అవకాశం ఉందని వారంటున్నారు. ఈ పరిస్థితుల్లో రోగులు, వైద్యుల ప్రయోజనాలు కాకుండా కార్పొరేట్ ఆసుపత్రుల ప్రయోజనాలకే పెద్ద పీట వేసినట్లు అవుతుందని వైద్యులు ఆరోపిస్తున్నారు.


తణుకు ప్రభుత్వాస్పత్రి

రాజకీయ దురుద్దేశంతో..

దేశవ్యాప్తంగా రిజిస్టర్ మెడికల్ గ్రాడ్యుయేట్లుగా పిలువబడుతున్న వైద్యులంతా కలిసి సభ్యులను ఎన్నుకుని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేస్తుంటారు. ఈ కౌన్సిల్ ద్వారా వైద్య విద్య, వైద్యుల రిజిస్ట్రేషన్ వంటివి పర్యవేక్షిస్తుంటుంది. అయితే ప్రస్తుతం ఈ విధానంలో లోపాలు ఎత్తిచూపుతూ రాజకీయ దురుద్దేశంతోనే ఎంసీఐను రద్దు చేసి ఆ స్థానంలో ఎన్‌ఎంసీ ఏర్పాటు చేయాలని కేంద్రం ఇటీవల బిల్లును కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ఈ విధానంలో స్వయంప్రతిపత్తిని కోల్పోవడంతో పాటు పూర్తిస్థాయి అధికారాలు రాజకీయ నాయకుల చేతిలోకి వెళ్లనున్నాయి. దీంతో వైద్య కళాశాల ఏర్పాటు, ఫీజుల వసూళ్లపై నియంత్రణ ఉండదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యవిద్యలో ప్రైవేట్ రంగంలో పెద్దఎత్తున ఫీజులపై నియంత్రణ ఎత్తివేసి తద్వారా ఎన్‌ఎంసీ సభ్యుల అవినీతి, స్వలాభాలకు గేట్లు తెరిచినట్లు అవుతుందని వైద్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే బ్రిడ్జి కోర్సుల పేరుతో అర్హత లేనివారిచే వైద్యం చేయించి ప్రజారోగ్యంతో ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని వారంటున్నారు. కనీస విద్యార్హత లేని ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణ అంటూ ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతోందని విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లాలోని వైద్యులు ఆందోళనకు దిగారు. దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు ప్రణాళికలు చేపట్టారు. ఇందులో భాగంగానే మంగళవారం దేశవ్యాప్తంగా వైద్యసేవలు నిలిపివేసి తమ నిరసన తెలిపారు. రాబోయే రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.

పెరగనున్న ఫీజులు

జిల్లాలోని ఏలూరు ఆశ్రం కాలేజీ ద్వారా ఏటా 150 మంది ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్లు బయటకు వస్తున్నారు. అంతేకాకుండా జిల్లాకు చెందిన సుమారు 1,500 మంది ఏటా మెరిట్‌ను బట్టి రాష్ట్రంలోని పలు వైద్యకళాశాలల ద్వారా ఎంబీబీఎస్ పట్టా పొందుతున్నారు. ప్రస్తుతం జిల్లాలోని సుమారు 20 ఐఎంఏ శాఖల ద్వారా దాదాపు 1,200 మంది వైద్యులు ఆయా విభాగాల్లో వైద్యవృత్తిలో కొనసాగుతున్నారు. ఈ చట్టం కార్యరూపం దాల్చితే ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఫీజులు భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా ఆయా కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లలో 60 శాతం మేర కాలేజీ యాజమాన్యాలే అమ్ముకునే అవకాశం ఉంటుంది. ఎంబీబీఎస్ పాసైన ప్రతి విద్యార్థి ప్రాక్టీస్ చేయాలంటే మరో పరీక్ష రాయాల్సి ఉంటుంది. వంద పరీక్షలు రాసి పాసైతే తప్ప ఎంబీబీఎస్ పట్టా చేతికి రాదు. మరో పరీక్ష రాయడమంటే అదనపు భారం తప్ప పెద్దగా ప్రయోజనం ఉండదని వైద్య విద్యార్థులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఆయుర్వేదం, హోమియో చదివే విద్యార్థులు కొత్తగా ప్రవేశపెట్టే బిల్లుతో మోడ్రన్ మెడిసిన్ ప్రాక్టీస్ చేసే అవకాశం ఉంటుంది. ఎన్‌ఎంసీ బిల్లు కార్యరూపం దాల్చితే వైద్యప్రమాణాలు పడిపోయే ప్రమాదం ఉందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వైద్య విద్య సామాన్యులకు అందకుండా పోతుందని వారంటున్నారు.

వాపసు తీసుకోవాలి



వైద్యరంగ ప్రాతినిధ్యాన్ని నామమాత్రం చేసేలా రూపకల్పన చేసిన నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ) బిల్లును సత్వరమే వాపసు తీసుకోవాలి. దేశ ఆరోగ్య విధానాలు రూపకల్పనలో భారత వైద్య మండలి (ఎంసీఐ) వంటి సంస్థలను భాగస్వాములను చేయాలి. ఆయుర్వేదం, హోమియో వైద్యులంతా ఏడాది సాధారణ శిక్షణ పొంది అల్లోపతి వైద్యం (ఇంగ్లిష్ వైద్యం) చేసేందుకు అనుమతించడం నిబంధనలకు విరుద్ధం. దీని వల్ల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు దూరమవుతాయి.

–డాక్టర్ జేవీవీఎన్ ప్రసాద్, కార్యదర్శి, ఐఎంఏ, తణుకు

సావిత్రిబాయి పూలే ఆదర్శనీయురాలు

- ఎమ్మెల్సీ రాము సూర్యారావు
- 61 మంది ఉపాధ్యాయినులకు పూలే అవార్డులు

ఏలూరు (మెట్రో): ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జరిగిన జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయ పురస్కార ప్రదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. చదవాలి, చదివించాలి అనే నినాదంతో పనిచేయాలన్నారు.

బాల్యవివాహాలు అడ్డుకోండి

జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక మాట్లాడుతూ బాల్యవివాహాల విషయంలో ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాల్లో అటువంటి ఘటనలు జరిగితే తక్షణమే సమాచారాన్ని అందించాలని సూచించారు. సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు అధికారి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడిచి మహిళా విద్యకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం డీఈఓ రేణుక, పెంటపాడు మాజీ ఎంపీపీ గాయత్రి, ఏడాది వేతనాన్ని విరాళంగా ప్రకటించిన ఉపాధ్యాయుడు బాలా వెంకటేశ్వరరావును సన్మానించారు. 61 మంది ఉపాధ్యాయినులకు సావిత్రి బాయి పూలే అవార్డులు అందించి సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కేఎస్‌వీకే రాజ్‌కుమార్ సన్మాన గ్రహీతలకు డైరీ, క్యాలెండర్ అందజేశారు.





సావిత్రిబాయి పూలే పురస్కారం అందుకుంటున్న పుష్పలత (ఆచంట), సభకు హాజరైన ఉపాధ్యాయులు

సన్మాన గ్రహీతలు వీరే..

డి.పుష్పలత, డి.విజయకుమారి, వి.వేదమణి, బి.వరలక్ష్మి, పి.కస్తూరిబాయి, కేపీ వేదకుమారి, నాగలక్ష్మి, ఆర్‌వీఎల్ కుమారి, ఎంఎస్ లక్ష్మీకుమారి, శారదమ్మ, పీఏకేవీఎల్ లక్ష్మీబాయి, ఎ.లక్ష్మీదేవి, ఎంఎం మాణిక్యరాణి, కె.నాగమణి, ఎ.శ్రీలత, వి.విజయకుమారి, వి.రామసీత, ఎన్.ఫ్లోరెన్స్‌గ్రేస్‌కుమారి, ఏవీ నళిని, కె.ఫాతిమాఅగస్టీన్, జి.కనకదుర్గమ్మ, జి.మరియమ్మ, బి.శ్రీదేవి, కేజే పావని, ఐ.రామలక్ష్మి, కె.భూదేవి, ఎం.సత్యవతి, పీఎల్‌పీ కామేశ్వరి, సీహెచ్ వీఎస్ కృష్ణవేణి, పీఎస్ కల్యాణి, సీహెచ్ పద్మావతి, ఎస్.జయప్రద, కె.మాస్టిన్‌బేబి, బి.కృష్ణవేణి, కె.రాజరాజేశ్వరి, జి.దివ్యవాణి, బి.శ్రీదేవి, కేపీవీ సుందరి, ఎం.వెంకటదుర్గరాణి, పి.సుగుణకుమారి, ఎస్.శిరీష, ఆర్‌ఎన్‌టీ లక్ష్మి, పి.శైలజ, ఎం.రాధ, కె.లక్ష్మి, జి.దుర్గాభవాని, వై.మణికుమారి, రాజ్యలక్ష్మి, కేవీ పద్మావతి, ఎస్.తులసిదేవి, జి.పద్మావతి, కె.కల్యాణి, సీహెచ్ గంగదేవి, కె.ఇందిర, ఎస్.మణెమ్మ, ఎం.వెంకమ్మ, ఎస్‌పీ జ్యోతి, ఎస్.కృపామణి, జి.సుచరిత, ఎస్‌జే ప్రభావతి, పి.అనురాధ.

ముందే క్లీన్‌చిట్ ఇచ్చేశారు

- దాడి చేసినా మంత్రిపై కేసు లేనట్లే
- సీసీ టీవీ ఫుటేజ్ కూడా చూడని పోలీసులు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: జిల్లాలో దాడులకు ప్రజాప్రతినిధులు కొత్త పదం కనిపెట్టారు. అది ప్రశ్నించడం. గతంలో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఏకంగా ఒక ఎస్సైని తన ఇంటికి పిలిచి కింద కూర్చోబెట్టి నిర్బంధించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఆయన చెప్పిన మాట పిలిచి ప్రశ్నించానని. ఇప్పుడు మంత్రి జవహర్ సొంత పార్టీ నాయకులపై దాడి చేస్తే మంత్రి తరపున పోలీసులు వకాల్తా పుచ్చుకుని చెబుతున్న మాట కూడా ప్రశ్నించడం కోసం పిలిచారని. సోషల్ మీడియాలో వచ్చిన వ్యాఖ్యలపై ఆగ్రహించి సొంతపార్టీ నేతలనే దాడి చేసి కొట్టిన మంత్రి జవహర్‌కు పోలీసులు ముందుగానే క్లీన్‌చిట్ ఇచ్చారు. మంత్రిగారు కొట్టలేదు. పిలిచి ప్రశ్నించారంతే అంటూ కొవ్వూరు డీఎస్పీ సన్నాయి నొక్కులతో మంత్రిగారిపై కేసు నమోదు చేసే ఉద్దేశం లేదని తేల్చి చెప్పారు. ఒకపక్క బాధితులు తమపై దాడి జరిగిందని చెబుతున్నప్పుడు అక్కడ ఉన్న సీసీ టీవీ ఫుటేజ్‌ను కనీసం పరిశీలించకుండా అసలు దాడి జరగలేదని ఏ విధంగా సర్టిఫికెట్ ఇస్తారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు మంత్రి జవహర్ ఈ అంశం నుంచి ఎలా బయటపడాలా అనే దానిపై తన అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు.

ఇటీవల ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా అన్నదేవరపేటలో జరిగిన కార్యక్రమం వివాదానికి ఆజ్యం పోసింది. ఆ సభలో జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కొంతమంది చేసిన నినాదాలతో మరోవర్గానికి ఆగ్రహం వచ్చింది. దీని తర్వాత ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరు వ్యాఖ్యలు చేసుకుంటూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే మంత్రి జవహర్ వద్ద పీఆర్‌ఓగా ఉన్న వ్యక్తి పోలీసులకు ఐదు ఫోన్ నెంబర్లు ఇచ్చి వారిపై కేసులు పెట్టాలని ఫిర్యాదు చేశారు. దాంతో అన్నదేవరపేట మాజీ ఉపసర్పంచ్ కాకర్ల సత్యేంద్ర ప్రసాద్‌కు పోలీసులు నోటీసులు ఇవ్వడం, ఇంటికి రా మాట్లాడదామని మంత్రి చెప్పడంతో వెళ్లడం, అక్కడ దాడి చేసి కొట్టాడని బాధితుడు ఆరోపించడం తెలిసిందే. దాడిని అడ్డుకునే ప్రయత్నం చేసిన ఉపసర్పంచ్‌పై కూడా మంత్రి, అతని అనుచరులు దాడి చేశారు. ఈ విషయాన్ని మరుసటిరోజు ఉదయమే బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును తీసుకున్న పోలీసులు కనీసం ఏం జరిగిందన్న విషయాన్ని విచారణ జరపలేదు. నిజంగా బాధితులు మంత్రి ఇంటికి వెళ్లారా? అక్కడ ఏం జరిగిందన్న విషయం కూడా పరిశీలన చేయకుండానే మంత్రిగారికి క్లీన్‌చిట్ ఇచ్చేశారు. మంత్రిగారు పిలిచి మాట్లాడారంతే. అక్కడే ఏం జరగలేదంటూ ఏకంగా డీఎస్పీ చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మంత్రిగారు దాడిచేసిన గదిలో సీసీ కెమేరాలు లేకపోయినా బయట ఉన్న సీసీ కెమేరాల ఫుటేజ్‌ను పరిశీలించినా వాస్తవం తెలిసి ఉండేదని బాధితులు చెబుతున్నారు. చేతులతో కొట్టడం అనేది దాడి కిందకు రాదు కాబట్టి కోర్టు ఆదేశాలు ఉంటే తప్ప తాము కేసు పెట్టలేమని పోలీసులు కొత్త భాష్యం చెబుతున్నారు.

31 వరకు 'బ్రాడ్‌బ్యాండ్-249' పొడిగింపు

ఏలూరు (వన్‌టౌన్): బీఎస్‌ఎన్‌ఎల్ ప్రమోషనల్ ఆఫర్ బ్రాడ్‌బ్యాండ్–249 పథకాన్ని ఈనెల 31 వరకు పొడిగించినట్టు జిల్లా బీఎస్‌ఎన్‌ఎల్ జనరల్ మేనేజర్ కేఎస్ వరప్రసాద్ తెలిపారు. బ్రాడ్‌బ్యాండ్–249 ప్లాన్‌కు ఇనస్టలేషన్ చార్జీలు లేవని ప్రకటనలో తెలిపారు.

ట్రాక్టర్ తిరగబడి మహిళ మృతి


మరియమ్మ మృతదేహం

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం మండల శివారు కొవ్వాడ సమీపంలో బుధవారం సాయంత్రం ట్రాక్టర్ తిరగబడి మహిళ మృతిచెందగా ఇద్దరికి కాళ్లు, చేతులు విరిగాయి. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. గోపాలపురం మండలం రాజంపాలెం మెట్టకాలనీకి చెందిన ఎనిమిది మంది కూలీలు దొండపూడికి చెందిన ట్రాక్టరులో బుట్టాయగూడెం మండలంలోని కొవ్వాడ సమీపంలో పత్తి దూది తీసేపనికి వెళ్లారు. పని ముగించుకుని తిరిగి వస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది. అయినపర్తి మరియమ్మ (40) అక్కడికక్కడే మృతిచెందింది. పల్లి వెంకట్రావు ఎడమకాలు విరిగిపోగా అతని భార్యకు రెండు చేతులూ విరిగిపోయాయి. పి.సీతమ్మ, అక్కాబత్తుల పార్వతి, మద్దిపాటి మరియమ్మ, అక్కాబత్తుల లక్ష్మి, పింద్రాల గంగమ్మ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు ఎల్‌అండ్‌డీ పేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడపడం వల్లే ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. ఎస్సై అల్లు దుర్గారావు సంఘటనా స్థలంలో వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయిండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరఫున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

- జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

- ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

- పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

- రాఖీ బంధం



- ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



రైతు బతుకుల్

పాలు ప

నాలుగేళ్ల పాలన

నలిగిపోతున్న రైతన్న

అప్పుల కుప్పే తోడన్నా..

పాడి బతుకుకు దిక్కు లేదన్నా..

జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..

అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..

శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..

జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర


మంచిరోజులొస్తాయ్..


చల్లంగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్


జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



...ల్లో...
...ంగిస్తా!


మెరిసిన సంతోషం


గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం :
చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 'ఘంటా'


ఘంటా మురళీ రామకృష్ణ


కొఠారు అబ్బయ్య చౌదరి

చింతలపూడి: వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులు బుధవారం అందినట్టు చెప్పారు. చింతలపూడి నియోజకవర్గంలో రాజకీయంగా అపార అనుభవం ఉన్న మురళిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మురళి మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్తగా అబ్బయ్య చౌదరి


దెందులూరు: వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గ సమన్వయ కర్తగా ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొఠారు రామచంద్రరావు తనయుడు, యుకె, యూరప్ దేశాల వైఎస్సార్ సీపీ కన్వీనర్‌గా ఉన్న కొఠారు అబ్బయ్య చౌదరి నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులు వచ్చినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

టీడీపీ పాలనలో అర్హులకు అన్యాయం


రాజవరం రచ్చబండలో సమస్యలు వింటున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

కొయ్యలగూడెం: టీడీపీ ప్రభుత్వంలో అర్హులకు అన్యాయం జరుగుతోందని, అందుకే తామే ఉదాహరణ అని రాజవరానికి చెందిన గ్రామస్తులు వాపోయారు. బుధవారం సాయంత్రం గ్రామ కూడలిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వద్ద గ్రామస్తులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తిరుమలాపురం ఎల్‌ఏసీఎస్ అధ్యక్షుడు దాసరి విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాట్లాడారు. గ్రామంలో ఎక్కువ శాతం వైఎస్సార్ సీపీ అభిమానులు అని, అందుకే టీడీపీ పాలకులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. పథకాలలో అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ సమస్యలను బాలరాజు నమోదు చేసుకున్నారు. రానున్న జగనన్న పాలనలో ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి తాడికొండ మురళీకృష్ణ, గ్రామ కన్వీనర్ అనంతల సుబ్బారావు, ఎస్‌కే మస్తాన్, ఎస్.విశ్వనాథం, ఎ.బ్రహ్మయ్య, టి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న టీడీపీ


విలేకర్లతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేతలు కొయ్యే మోషేన్‌రాజు, తానేటి వనిత

కొవ్వూరు: టీడీపీ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని, ఇటీవల కొవ్వూరు నియోజక వర్గంలో జరిగిన ఆరు హత్యలే అందుకు నిదర్శనమని వైఎస్సార్ సీపీ రాజమండ్రి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు కొయ్యే మోషేన్‌రాజు ఆరోపించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'బీరు హెల్త్ డ్రింక్' అని మంత్రి జవహర్ అన్న వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో ఎన్నో వేలమంది కామెంట్లు పెట్టారని, కానీ వాళ్లలందరిని వదిలేసి ఆ పార్టీకే చెందిన నియోజకవర్గంలోని వ్యక్తులపై కేసు పెట్టించడం గమనార్హం అన్నారు. కార్యకర్తలపై దాడి చేసిన మంత్రిపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడం సరికాదన్నారు. ఈ విషయంలో డీఎస్పీతో విచారణ చేయించాలన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తానేటి వనిత మాట్లాడుతూ జవహర్ ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి ఆరు హత్యలు జరిగాయన్నారు. నియోజకవర్గంలో అరాచకం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోడూరి శివరామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పట్టాభి రామారావు(అబ్బులు), పార్టీ దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పిడి విజయరావు తదితరులు పాల్గొన్నారు.

రాజు ది గ్రేట్

- ఆదర్శప్రాయంగా నిలుస్తున్న పోతురాజు మాస్టారు
- బ్రెయిలీ లిపిలో చదివి విద్యార్థులకు పాఠాల బోధన
- నేడు ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం


బ్రెయిలీ పుస్తకాల ఆధారంగా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్న మల్లాబత్తుల పోతురాజు

జ్ఞానం మూడో నేత్రం అంటారు. మరీ ముఖ్యంగా అంధులకు చదువు చాలా ముఖ్యం. కళ్లతో లోకాన్ని చూడలేకపోయినా ఆత్మస్థైర్యం, పట్టుదలతో ప్రపంచాన్ని జయించగలరు. అంధులకు ప్రత్యేకంగా బ్రెయిలీ లిపి కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జీవితమే దీనికి ఉదాహరణ. తన మూడు సంవత్సరాల వయస్సులోనే




ఒక ప్రమాదంలో ఆయన చూపు కోల్పోయారు. కానీ ఆత్మస్థైర్యాన్ని వీడక బ్రెయిలీ పేపర్ మీద ఎత్తు చుక్కల ఆధారంగా ఒక భాష రూపొందించారు. ఈ చుక్కలను స్మర్శించడం ద్వారా కనిపించకపోయినప్పటికీ చదివేలా లిపి రూపొందించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. నేడు ఆ చుక్కల భాషే ఎందరో అంధుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన అంధ ఉపాధ్యాయుడు మల్లాబత్తుల పోతురాజుది ఇటువంటి ఆదర్శప్రాయమైన జీవితమే. నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఆ వివరాలు ఇలా..

–జంగారెడ్డిగూడెం రూరల్

కంటి చూపు కోల్పోయినా పట్టుదలతో ప్రభుత్వ టీచర్ ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారు ఉపాధ్యాయుడు మల్లాబత్తుల పోతురాజు. మేనరికం కారణంగా బాల్యం నుంచి చూపుకు దూరమైనా ఎంతో కష్టపడి పీజీ స్థాయి వరకు చదువుకొని తాను విద్యనభ్యసించిన పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మల్లాబత్తుల పోతురాజు ఇదే




పోతురాజు మాస్టారు వద్ద ఉన్న బ్రెయిలీ లిపిలోని పాఠ్యపుస్తకం

గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాల మెయిన్‌లో 7 వ తరగతి వరకు విద్యనభ్యసించారు. అనంతరం 8 నుంచి టెన్త్ వరకు హైదరాబాద్‌లోని జీబీహెచ్‌ఎస్ పాఠశాలలో, ఇంటర్మీడియట్ మలక్‌పేటలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ నిజాం కళాశాలలో, పీజీ ఉస్మానియాలో, బీఈడీ నల్లగొండలో విద్యనభ్యసించారు. 2001 డీఎస్సీలో టీచర్‌గా ఎంపికైన అనంతరం పోతురాజు మాస్టారు 2002 జనవరిలో పోలవరం ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 2003 నుంచి జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టారు. 2012 నుంచి తన స్వగ్రామమైన శ్రీనివాసపరంలో ఉన్న తాను చదివిన పాఠశాలలోనే ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టారు. తన సొంత గ్రామంలో, చదివిన పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయడం పోతురాజు జీవితంలో మరిచిపోని అనుభూతిగా నిలిచింది. పోతురాజు బ్రెయిలీ ద్వారా తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుంటూ వచ్చారు.

ఆకట్టుకునే విద్యాబోధన

పోతురాజు మాస్టారు విద్యాబోధన అంటే విద్యార్థులకు ఎంతో ఆసక్తి. అంధత్వం ఉన్నా పాఠ్యాంశాలకు సంబంధించిన బ్రెయిలీ పుస్తకాలను తెప్పించుకుని మరీ విద్యను బోధిస్తున్నారు. బ్రెయిలీ పుస్తకంలో చుక్కలను చేతితో తాకుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. బోర్డు దగ్గరగా తన కళ్లను పెట్టి అక్షరాలను కూడా అవలీలగా రాస్తూ విద్యాబోధన చేస్తున్నారు. 2012 సంవత్సరంలో పోతురాజు మాస్టారు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా అందుకున్నారు.

నా ఆత్మస్థైర్యమే నన్ను నడిపించింది

నాకు చిన్ననాటి నుంచి అంధత్వం ఉన్నా ఏనాడు కుమిలిపోలేదు. ఆత్మస్థైర్యంతో చదివి అనుకున్నది సాధించాను. నా తల్లితండ్రులైన రాములు, సీతల ప్రోత్సాహం కూడా ఎంతో ఉంది. నా స్వగ్రామంలో నేను చదవిన పాఠశాలలోనే ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉంది. వైకల్యం కలిగిన వారిని చూసి అయ్యో పాపం అనేదాని కన్నా.. చేతనైనా సాయం చేస్తే ఎంతో మేలు చేసినవారవుతారు.

–మల్లాబత్తుల పోతురాజు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

మోసపూరిత ప్రభుత్వాన్ని తరిమి కొట్టండి

వైఎస్సార్ సీపీ ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎల్


కుప్పనపూడిలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎల్

ఆకివీడు: ఎన్నికల్లో అబద్ధలాడి గద్దెనెక్కిన చంద్రబాబు మోసపూరిత ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని వైఎస్సార్ సీపీ ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎల్ నర్సింహరాజు పిలుపునిచ్చారు. మండలంలోని కుప్పనపూడి గ్రామంలో బుధవారం గడపగడపకూ వైఎస్సార్ సీపీ, పల్లె నిద్ర, నవరత్నాల పథకం ప్రచారయాత్రను నిర్వహించారు. తొలుత పార్టీ సీనియర్ నాయకుడు నంద్యాల సీతారామయ్య పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేశారు. అనంతరం ఆయన నివాసం నుంచి గడపగడపకూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన సెంటర్‌లో పార్టీ సీనియర్ నాయకుడు నంద్యాల పెద్దిరాజు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నవరత్నాల పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. స్థానిక రంగా విగ్రహం వద్ద రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీవీఎల్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు మద్దతు కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. నియోజకవర్గంలో నిఖార్సయిన నాయకుడ్ని ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పదవులు, డబ్బును ఆశించి రాజకీయాల్లోకి రాలేదన్నారు. సేవలు చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పిలిచి తనకు ఉండి సీటు కేటాయించినట్టు చెప్పారు. అందుకే నేను ముందుకు వచ్చి మీ ఆశీస్సులు కోరుతున్నానన్నారు. దోచుకో, దాచుకో అన్నట్టుగా ప్రస్తుత ఎమ్మెల్యే ఉన్నారని విమర్శించారు. పార్టీ సీనియర్ నాయకుడు సీతారామయ్య మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను ప్రస్తావించారు. పార్టీ ఆకివీడు, ఉండి మండల కన్వీనర్లు గుండా సుందరరామ నాయుడు, గుల్లిపల్లి అచ్చారావు, కేశిరెడ్డి మురళీ, పుప్పాల పండు, షేక్ హుస్సేన్, అంబటి రమేష్, జామి శ్రీనివాస్, కట్రెడ్డి సత్యనారాయణ, సీతారామయ్య, అడబాల శ్రీనివాస్, బండి కొండ, తోట సీతయ్య, మంచాల నానాజీ, అల్లాడి శివయ్య, మారంపూడి చిన్నా, మేకా కొండత, ఎస్.కె. ఆరీఫ్, ఎండి. జక్కీ, తోట శివాజీ, వీజే కోటేశ్వరరావుబాబు, ఎండీ సిద్ధిక్, బొడ్డు వజ్రం, మందలంక జాన్ వెస్లీ, అయి భీమవరం రాజు, జోగి నాగరాజు, నిమ్మల నాగు, కట్టా వెంకట్రావు, క్రిస్మస్ రావు, ఎంపిటిసి నంద్యాల శ్యామల, ఎం.దీనమనస్సు, గ్లాడ్‌సన్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేయనేల?

• జిల్లాలో నిస్సారంగా భూసార పరీక్షలు • సకాలంలో అందని ఫలితాలు • ఆవేదనలో రైతులు


భూసార పరీక్షల కోసం మట్టి నమూనాలు సేకరిస్తున్న దృశ్యాలు

నేల స్వభావాన్ని తెలుసుకుని వ్యవసాయం చేయడం లాభదాయకం. దీని కోసం ప్రతి రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి. అయితే జిల్లాలో భూసార పరీక్షలు నిర్లక్ష్యంగా సాగుతున్నాయి. సకాలంలో పరీక్ష ఫలితాలను రైతులకు అందించకపోవడంతో నష్టం కలుగుతోంది. పంట వేసిన తర్వాత ఫలితాలు ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. భూసార పరీక్షల కేంద్రాల్లో సిబ్బంది కొరత అగ్ని పరీక్షగా మారిందని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. *– జంగారెడ్డిగూడెం*

జిల్లాలో జంగారెడ్డిగూడెం, భీమవరం భూసార పరీక్షా కేంద్రాల్లో ల్యాబ్ అసిస్టెంట్‌లు లేరు. కేవలం తాడేపల్లిగూడెంలో మాత్రమే ల్యాబ్ అసిస్టెంట్‌లు ఉన్నారు. భూసార పరీక్షలు నిర్వహించే సమయంలో మండల వ్యవసాయ అధికారులనే డిప్యూటేషన్‌పై వేసి భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారు. గత ఏడాది భీమవరం, జంగారెడ్డిగూడెంలలో సిబ్బంది కొరత నేపథ్యంలో ఒక్క తాడేపల్లిగూడెంలోనే జిల్లా వ్యాప్తంగా పరీక్షలు నిర్వహించారు. ఇలా పలు సమస్యలతో కేంద్రాలు సకాలంలో భూసార పరీక్షలు నిర్వహించలేక తత్సారం చేస్తున్నాయి. దీంతో రైతులు నష్టపోతున్నారు.

భూసార పరీక్షలు ఇలా..

వ్యవసాయ భూములన్నింటికీ భూసార పరీక్షలు నిర్వహించాలని కేంద్రం లక్ష్యంగా నిర్దేశించింది. వ్యవసాయాధికారులు నేరుగా వచ్చి భూసార పరీక్షలు నిర్వహిస్తే రైతు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. ఒకవేళ రైతు స్వచ్ఛందంగా భూసార పరీక్షలు చేయించుకోవాలంటే రూ.10 చెల్లించాల్సి ఉంటుంది. ఏటా మెట్ట ప్రాంతంలో జనవరి నుంచి, డెల్టా ప్రాంతంలో ఏప్రిల్ నుంచి వ్యవసాయ భూముల మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహిస్తుంటారు. ప్రతి 6.25 ఎకరాలకు ఒక నమూనాను సేకరించి, ఆ భూముల్లో ఎంతమంది రైతులు ఉంటే అంత మంది రైతులకు సాయిల్ హెల్త్‌కార్డు (భూసార పరీక్ష విశ్లేషణ పత్రం) జారీ చేస్తారు. ఇలా జారీ చేసిన హెల్త్‌కార్డు ప్రకారం ఆయా భూముల్లో ఏయే పోషకాలు ఉన్నాయి, లేని పోషకాలు ఏంటి గుర్తించి ఏ రకం ఎరువులు వాడాలో వ్యవసాయాధికారులు రైతులకు సూచించాల్సి ఉంటుంది. ఈ సాయిల్ హెల్త్ కార్డు పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

జీవం కోల్పోతున్న భూమి

సాధారణంగా భూమిలో 45 శాతం ఖనిజాలు, 25 శాతం గాలి, 25 శాతం నీరు ఉంటాయి. మిగిలిన 5 శాతం సేంద్రియ పదార్థాలు ఉండాలి. అంటే జీవనద్రవ్యం, వేర్లు, సూక్ష్మరాశి ఇలా. వీటికారణంగానే సాగులో నాణ్యత పెరిగి, ఆరోగ్యవంతమైన పంటను సాధించగలుగుతాం. అయితే దేశంలోని పంట భూముల్లో సేంద్రియ పదార్థాల శాతం 0.4 శాతం ఉందంటే మనం భూమిని ఎంత నిస్సారంగా మారుస్తున్నామో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల కాలంలో కలుపు మందుల వినియోగం బాగా ఎక్కువైంది. దీని వల్ల భూమిలోని సూక్ష్మజీవులు అధికంగా నాశనం అవుతున్నాయి.

సమగ్ర పోషక యాజమాన్యమే రక్ష

రైతులు ముందుగా మట్టిలో ఏయే పోషకం ఎంత మోతాదులో ఉందో పరీక్షలు చేయించుకోవాలి. తద్వారా రైతులు ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని చేపట్టాలి. సాధ్యమైనంత వరకు రైతులు సేంద్రియ పద్ధతిలోనే వ్యవసాయం కొనసాగించడం ఉత్తమం. రాలిన చెట్ల ఆకుల్లో సకల పోషకాలు ఉంటాయి. ఇవి భూమిలో కలిసేలా రైతులు చర్యలు చేపట్టాలి. అంతేగాని తగులబెట్టకూడదు. రాలిన ఆకుల్లో ఎండిన వాటిలో కర్బనం, ఆకుపచ్చని వాటిలో నత్రజని ఉంటుందని శాస్త్రజ్ఞులు తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలో సమగ్ర పోషక యాజమాన్యం భూమి రక్ష అని అధికారులు సూచిస్తున్నారు.

భూసార పరీక్ష విశ్లేషణ

భూసార పరీక్షల్లో నేల లక్షణాలు, స్థూల, సూక్ష్మ, ద్వితీయ పోషకాల లభ్యతను పరిశీలిస్తారు. దానికి అనుగుణంగా ఏ కాలాల్లో ఏయే పంటలు వేయాలి, ఎంత మోతాదులో పశువుల ఎరువు, రసాయనిక ఎరువులు, జీవన ఎరువులు వాడాల్సింది సూచిస్తారు.

జిల్లాలో సాగులో ఉన్న భూమి
4,20,510 హెక్టార్లు

గత ఏడాది భూసార పరీక్షలు చేయించినరైతులు :
2,63,206

జిల్లాలో భూసార పరీక్షా కేంద్రాలు 3
(తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం, భీమవరం)

ప్రతి 6.25 ఎకరాలకు ఒక నమూనా సేకరణ

మట్టిలో ఉండేవి :

ఖనిజాలు	45%
నీరు	25%
గాలి	25%
సేంద్రియ పదార్థం	5%

భూమి సంరక్షణ ఇలా..



- ముందుగా సమస్యాత్మక భూములను బాగు చేయాలి. నల్లచవుడు, తెల్ల చవుడు, ఆమ్ల నేలల్లో అధికారుల సూచనల మేరకు జిప్సం, సున్నం వేయడం, నేలను కలియదున్నడం చేయాలి. మంచినీటితో మడులు కట్టి, 24 గంటల తరువాత విడిచి పెట్టాలి.
- జింకు, ఇనుము, మాంగనీసు, రాగి, బోరాన్‌లు నేలలో ఏ మేరకు ఉన్నాయో తెలుసుకుని తదనుగుణంగా లోపాలు సవరించుకోవాలి
- భూమి తేమ, వేసిన ఎరువులను సమగ్రంగా వినియోగించుకోవాలంటే సేంద్రియ ఎరువులైన చివికిన పశువులు, కోళ్ళు, గొర్రెల ఎరువు, పచ్చిరొట్ట, వానపాముల ఎరువు వేయాలి.
- జీవన ఎరువులను సేంద్రియ ఎరువుతో కలిపి వేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయి.
- అవసరం మేరకు మాత్రమే రసాయనిక ఎరువులు వినియోగించుకోవాలి. అయితే వీటన్నింటికి ముందుగా ఆయా నేల పరిస్థితిని రైతులు తెలుసుకోవాల్సి ఉంటుంది.

సకాలంలో చేయాలి



భూసార పరీక్షలు సకాలంలో చేసి అందించాలి. వ్యవసాయ శాఖాధికారులు సకాలంలో భూసార పరీక్షలు చేయకపోవడంతో భూసార పరీక్షా ఫలితాలు అందక ఇబ్బందులు పడుతున్నాం. పంట వేశాక ఫలితాలు రావడంతో ఉపయోగం లేకుండా పోతోంది.

–వామిశెట్టి హరిబాబు, రైతు

నేటి నుంచి వంతులవారీ నీటి విడుదల

జిల్లా వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పొత్తూరి

పాలకొల్లు సెంట్రల్: రైతులందరికీ నీటిని సక్రమంగా అందివ్వాలనే ఉద్దేశంతో గురువారం జిల్లా వ్యాప్తంగా వంతులవారీ నీటి విడుదల అమలు చేయనున్నట్టు జిల్లా వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పొత్తూరి రామాంజనేయరాజు(రామరాజు) తెలిపారు. బుధవారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రామరాజు, నీటి పారుదల శాఖ ఎస్ ఈ ఆర్ రఘునాథ్ పాల్గొన్నారు. రామరాజు మాట్లాడుతూ గోదావరి డెల్టా ప్రాంతానికి విజ్జేశ్వరం నుంచి 4600 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని తెలిపారు. ఇందులో 80 శాతం నీరు సీలేరు నుంచి వస్తుందన్నారు. ఏటా గోదావరి డెల్టాకు దాళ్వాలో సుమారు 5 వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని, కానీ నేడు 4600 క్యూసెక్కులు మాత్రమే విడుదల అవుతుండడంతో నీటిని రైతులకు ఇబ్బందులు లేకుండా వంతులవారీగా విడుదల చేయనున్నట్టు తెలిపారు. జిల్లాలో దాళ్వాకు 4.60 లక్షలు ఎకరాలు సాగవుతుందన్నారు. దాదాపుగా జిల్లా అంతా ఊడ్పులు అయ్యాయని, నరసాపురం, పాలకొల్లు ప్రాంతాల్లోనే ఊడ్పుల్లో వెనుకపడి ఉన్నారన్నారు. జిల్లాలో 120 క్రాస్ బండ్‌ల నిమిత్తం రూ.4 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ప్రస్తుతం వదిలే నీరు సాగుకు, తాగునీటికి తప్ప చేపలు, రొయ్యల చెరువులకు వాడితే మాత్రం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక వేళ దౌర్జన్యంగా చెరువులకు నీటిని తోడితే ఇంజన్లు సీజ్ చేస్తామన్నారు. ఈఈ జి.శ్రీనివాసరావు, డీఈ సీహెచ్ వెంకటనారాయణ, ఏఈ పి.సత్యనారాయణ, నీటి సంఘం సభ్యులు ఉంగరాల లక్ష్మీనరసింహరావు పాల్గొన్నారు.

'జన్మభూమి' రసాభాస

• ఎమ్మెల్యేను అడ్డుకున్న గ్రామస్తులు • రైతులకు న్యాయం చేయాలంటూ నినాదాలు


జన్మభూమికి వస్తున్న ఎమ్మెల్యే మాధవ నాయుడును అడ్డుకుంటున్న రైతులు

మొగల్తూరు: పేరుపాలెం నార్త్, సౌత్‌లో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం రసాభాసగా మారింది. ఉదయం పేరుపాలెం నార్త్‌లో అధికారుల బృందాన్ని రైతులు అడ్డుకోగా, పేరుపాలెం సౌత్‌లో ఎమ్మెల్యే బండారు మాధవనాయుడును అడ్డుకున్నారు. పేరుపాలెం సహకార సంఘంలో చోటు చేసుకున్న అవినీతిపై విచారణ జరిపి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బతికున్న వారికి, మృతి చెందిన వారికి రుణాలు చెల్లించాలంటూ నోటీసులు జారీ చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. సొసైటీలో జరిగిన అవినీతిపై 51వ విచారణ జరుపుతున్న అధికారిపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చి విచారణ నివేదికను ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రైతులు రుణాలు తీసుకోకపోయినా తీసుకున్నారంటూ నోటీసులు ఇచ్చారని, రికార్డులు చూపమంటే చూపించడంలేదని, ప్రజాప్రతినిధులు ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి అవినీతి పరులకు వంత పాడటం సరైందకాదని, ఎమ్మెల్యే మాధవ నాయుడు వెంటనే జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేసే వరకూ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనకుండా ఎమ్మెల్యేను అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో పోలీసులు ఇరు వర్గాలను నిలువరించి గట్టి భద్రత మధ్య ఎమ్మెల్యేను జన్మభూమి కార్యక్రమానికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 51వ విచారణ పారదర్శకంగానే జరుగుతుందని, రైతులకు న్యాయం జరగుతుందని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం


దాత శరత్‌చంద్రకు విరాళం బాండ్ అందిస్తున్న ఆలయ ఈవో త్రినాథరావు

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక భక్తుడు బుధవారం రూ.1,00,116ను విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన ఎం.శరత్‌చంద్ర ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈ విరాళాన్ని అన్నదాన కార్యాలయంలో జమచేశారు. దాతకు ఆలయ ఈవో వేండ్ర త్రినాథరావు విరాళం బాండ్‌ను అందించి అభినందించారు.

డీవైఈఓ పోస్టుల భర్తీకి చర్యలు

ఏలూరు(ఆర్ఆర్‌పేట): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీవైఈఓ పోస్టులను భర్తీ చేయడానికి జిల్లాల వారీగా జిల్లా పరిషత్, ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓల సీనియారిటీ జాబితాను సిద్ధం చేసి ఈ నెల 8వ తేదీ లోపు సమర్పించాలని కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ జిల్లా విద్యాశాఖాధికారులు కోరారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదలయ్యాయని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను నెలవారీ పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ఆయన కోరారు. పదో తరగతి పరీక్షలు దగ్గరపడుతున్నందున సబ్జెక్టు టీచర్ల కొరతను నివారించాలన్నారు.

సద్గురు నాన్న కుటుంబానికి యర్రా పరామర్శ



జిన్నూరులో సద్గురు నాన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పీ మాజీ చైర్మన్ యర్రా నారాయణస్వామి

పోడూరు: జిన్నూరుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సద్గురు నాన్న స్వర్గస్తులు కావడంతో ఆయన కుటుంబాన్ని బుధవారం జెడ్పీ మాజీ చైర్మన్ యర్రా నారాయణస్వామి పరామర్శించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక ధోరణిని పెంపొందించేందుకు, వారిని భక్తి మార్గంలో నడిపేందుకు సద్గురు నాన్న బోధనలు ఎంతో దోహదపడేవన్నారు. ఆయన మృతి సమాజానికి తీరని లోటన్నారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని నారాయణస్వామి గుర్తు చేసుకున్నారు. నాన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు పాలవలస తుల సీరావు, మాజీ ఎంపీటీసీ బీహెచ్ సత్యనారాయణరాజు తదితరులు నారాయణస్వామి వెంట ఉన్నారు.

వెలివేసి బతకనివ్వడం లేదు!

పెనుగొండ: సంఘం నుంచి వెలివేసి ,గ్రామంలో జీవించనివ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తామరాడకు చెందిన మామిడిశెట్టి ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు నరసాపురం డీఎస్పీకి, పెనుగొండ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.



తామరాడలో దగ్ధమైన పశువుల పాక

కొందరు వ్యక్తులు గ్రామంలో తనను నానా ఇబ్బందులకు గురి చేస్తూ మంగళవారం తన పశువుల పాకను సైతం తగలబెట్టారని వాపోయాడు. తన ఇంటి వద్ద డ్రైయిన్‌ను కాలువలా తవ్వి బయటకు రానివ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. గ్రామంలో ఉండనివ్వమంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

గత జన్మభూమి ఫిర్యాదులన్నీ పరిష్కరించాం

జన్మభూమి సభలలో మంత్రి పితాని సత్యనారాయణ

ఆచంట:

గత జన్మభూమి కార్యక్రమాలలో వచ్చిన అన్ని ఫిర్యాదులు పరిష్కరించామని, అర్హత లేని అర్జీలను మాత్రం తిరస్కరించామని మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని పెదమల్లం, కోడేరు, కొడమంచిలి, పెనుమంచిలి గ్రామాల్లో నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో జరిగిన సభలలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో దశల వారిగా అర్హులైన పేదలు అందరికీ ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తున్నామని చెప్పారు. ఆయా కార్యక్రమాలలో డీసీసీబీ చైర్మన్ ముత్యాల



పెదమల్లం జన్మభూమి గ్రామసభలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ

వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి.గంగాయం, ఆచంట, పెనుగొండ ఏఎంసీ చైర్మన్లు ఉప్పలపాటి సురేష్‌బాబు, సానబోయిన గోపాలకృష్ణ, ఎంపీపీ మేకా పద్మకుమారి, జెడ్పీటీసీ బండి రామారావు, మండల ప్రత్యేక అధికారి పీవీ కొండయ్య, తహసీల్దారు కె రాజేంద్రప్రసాదు, ఎంపీడీవో సంగాని వెంకటేశ్వర రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కొండేటి వీరాస్వామి, పెచ్చెట్టి సత్యనారాయణ, చిలుకూరి వీర వెంకట సత్యనారాయణ, వర్ధనపు నవ మోహిణి, మండల టీడీపీ అధ్యక్షుడు కేతా మీరయ్య, సిద్ధాంతం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తమ్మినీడి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై మంత్రి ఆగ్రహం

జన్మభూమి కార్యక్రమాలలో మంత్రి పితాని సత్యనారాయణ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్లు, రేషన్ కార్డుల జాబితాలపై అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడంతో ఎంపీడీవో, తహసీల్దార్లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి సభలకు అధికారులు పూర్తి సమాచారంతో రాకపోతే సహించేదిలేదని హెచ్చరించారు.

రామన్నపాలెంలో గ్రామ సంఘ భవనానికి శంకుస్థాపన

పెనుగొండ: డ్వాక్రా మహిళల గ్రామ సంఘ నిర్వహణ భవనానికి మంత్రి పితాని సత్యనారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.12 లక్షల వ్యయంతో భవనాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో పెనుగొండ, ఆచంట ఏఎంసీ చైర్మన్లు సానబోయిన గోపాలకృష్ణ, ఉప్పలపాటి సురేషబాబు, వైస్ చైర్మన్ బడేటి బ్రహ్మాజీ, ఎంపీపీ పల్లి జాలీసురేఖ, జడ్పీటీసీ రొంగల రవికుమార్, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కేతా సత్తిబాబు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



కొమ్ముచిక్కాలలో ఎంపీపీ వాణి, సర్పంచ్ దుర్గాభవానిని సన్మానించిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు



పెనుగొండ ఎస్వీకేపీ కళాశాల విద్యార్థినులకు బీఎస్ఎఫ్ నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం చేసిన దృశ్యం

పోడూరు: మనదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేను నేటి విద్యార్థినులు, బాలికలు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ గుంటూరి వాణి పిలుపునిచ్చారు. కొమ్ముచిక్కాల శివారు ఏఎస్ఆర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలికా విద్యపై సమాజాన్ని చైతన్యవంతం చేశారన్నారు. ఆమె చిత్రపటానికి వాణి , సర్పంచ్ గూడూరి దుర్గాభవాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీని, సర్పంచ్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుడు జి.సత్యనారాయణ, యరకరాజు పెద్దిరాజు, యరకరాజు శేషారత్నం, సత్య సుందరి, సవరపు జయమణి, మరియమ్మ పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో...

పెనుగొండ: సావిత్రి బాయి పూలే జయంతి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం పెనుగొండ ఎస్వీకేపీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నడింపల్లి సూర్యనారాయణరాజు, బీఎస్పీ నాయకులు పొట్ల సురేష్, యలమంచిలి బాలు, బీఎస్ఎఫ్ నాయకులు గుమ్మడి వరప్రసాద్, ఎ.ఏసు తదితరులు పాల్గొన్నారు.

100 మందికి నేత్ర పరీక్షలు

పెనుగొండ: భీమవరానికి చెందిన డాక్టర్ రమణరాజు కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పెనుగొండ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి ప్రారంభించారు. తలనొప్పి, కంటి మసక, మేహచుక్కలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించారు. సుమారు 100 మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో యాదాల రవిచంద్ర, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌వి రాజుకు ప్రతిభా పురస్కారం

పాలకొల్లు టౌన్: బీఎస్ఎన్ఎల్ పాలకొల్లు టెలిఫోన్ ఎక్ఛ్సేంజ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీవీఎస్ఎన్ రాజు ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. టెలిఫోన్ వినియోగదారుల నుంచి బాకీలను వసూలు చేయడంలో ఆయన చేసిన కృషితో పాలకొల్లు బీఎస్ఎన్ఎల్ ఎక్ఛ్సేంజ్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా టెలికం మేనేజర్ కేఎస్ వరప్రసాద్ చేతుల మీదుగా రాజు పురస్కారాన్ని అందుకున్నారు.

ట్రిప్లెట్ బనానా

పోడూరు : సాధారణంగా రెండు అరటి పళ్లు కలిసిపోయి ఉండడం మనం చూస్తుంటాం.. గుమ్మలూరు శివారు తోటమెరక పాఠశాల ప్రాంగణంలో ఒక అరటిగెలకు మూడు అరటిపళ్లు కలిసిపోయి ఉన్నాయి. పాఠశాల కిచెన్‌గార్డెన్‌లోని అరటిచెట్టుకు ఈ గెల వేసింది. ముగ్గురు కలలను ట్రిప్లెట్ అంటారుగా అలాగే ఈ అరటి పళ్లను ట్రిప్లెట్ బనానా అంటున్నారు. వీటిని విద్యార్థులు, పలువురు స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారని పాఠశాల ఉపాధ్యాయులు డీబీటీ సుందరి, రామకృష్ణ తెలిపారు.



కలిసిపోయిన మూడు అరటిపళ్లు

అసంపూర్తి నిర్మాణం.. నిధులు వృధా

పెనుమంట్ర:

కొన్ని పనులు అసంపూర్ణంగానే మిగిలిపోతాయి. ప్రజా ప్రయోజనం కలిగిందా లేదా అనే దాని కన్నా ఉన్న నిధులతో పనులు సరిపెట్టడం అధికారులకు ఆనవాయితీగా మారింది. అలాంటి నిర్లక్ష్యపు పనులకు ఆనవాలే ఈ సామాజిక భవన నిర్మాణం. మార్టేరు గ్రామం తోకపేట వాసుల కోసం దాశాబ్దం క్రితం ఇక్కడ సామాజిక భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. నిధులు సరిపడక ఇదిగో ఇలా మధ్యలో పనులు నిలిపిశారు. దీంతో ఎటువంటి ప్రయోజనం లేక ఈ అసంపూర్ణ భవనం నిరుపయోగంగా



మార్టేరు శివారు తోకపేటలో అసంపూర్తిగా సామాజిక భవనం

పడిఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు మరోమారు ఇటుకేసి చూసి సమస్యను పరిష్కరించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

వెండితెర



ఆచంట	
కల్యాణచక్రవర్తి	: ఒక్క క్షణం
వల్లూరు	
విజయకృష్ణ	: ఎంసీఏ
పాలకొల్లు	
గీతా అన్నపూర్ణ	: హలో
మారుతి	: ఎంసీఏ
అడబాల స్క్రీన్ 1	: ఎంసీఏ
అడబాల స్క్రీన్ 2	: హలో
శ్రీనివాస డీలక్స్	: ఆక్సిజన్
శ్రీనివాస మినీ	: రాజుగారి గది 2
శ్రీనివాస డిజిటల్	: ఇది
రంజని	: సప్తగిరి ఎల్ఎల్‌బీ

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.




విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.



మూత్రం తయారీ విధానం

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A

B

C

D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.


First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.



3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt



BANK
POs, Clerks
Special
Reasoning

C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation


1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒




∴ U is the daughter of Y ⇒



Y is the only child of D and D is married to X ⇒




D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations



5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3


6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q


T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

హేలాపురిలో సంక్రాంతి శోభ


ఆకట్టుకున్న చిన్నారుల శివతాండవం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): హేలాపురి అప్పుడే సంక్రాంతి శోభను సంతరించుకుంది. జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. దీనిలో భాగంగా బుధవారం రాత్రి స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీటిని ఎమ్మెల్సీ రామసూర్యారావు ప్రారంభించారు. సమాచార శాఖ సహాయ సంచాలకుడు విష్ణుభొట్ల భాస్కర నరసింహం మాట్లాడుతూ హేలాపురిలో పది రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, జిల్లా వ్యాప్తంగా 30 కళా బృందాలతో ప్రతి పల్లెలో, ప్రతి వార్డులో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈనెల 4వ తేదీ సాయంత్రం ఏలూరు బావిశెట్టి వారిపేట గౌతు లచ్చన్న కమ్యూనిటీ హాలులో సంక్రాంతి సంబరాలు జరుగుతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. జానపద, కూచిపూడి నృత్యాలు ఆహూతులతో ఔరా అనిపించాయి.


అలరించిన ప్రదర్శన

బ్రహ్మోత్సవం.. భక్తిపారవశ్యం

ఏలూరు(ఆర్‌ఆర్‌పేట):

స్థానిక రామచంద్రరావు పేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఆధ్యాత్మిక ప్రవచనాలు ఆలోచింపజేశాయి. సాయంత్రం నగరానికి చెందిన కొత్త సాహితి అన్నమయ్య సంకీర్తనలు ఆలపించి భక్తులకు వీనుల విందు చేశారు. అనంతరం కూచిపూడి కళాకారిణి మౌవ్య ప్రదర్శించిన నృత్యం అబ్బురపరిచింది. రాత్రి 7 గంటల నుంచి శ్రీనివాస మంగాపురానికి చెందిన శ్రీ స్వస్వరూపానంద స్వామి భగవద్గీత 16వ అధ్యాయంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఆలయ అర్చకులు ఇల్లెందుల శ్రీనివాసాచార్యులు, కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బీహెచ్‌వీఎస్‌ఎన్ కిషోర్ కుమార్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.


ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తున్న శ్రీ స్వస్వరూపానంద స్వామి


కూచిపూడి కళాకారిణి మౌవ్య నాట్యవిన్యాసం

సౌత్‌జోన్ హాకీ టోర్నీకి బీవీరాజు డిగ్రీ కళాశాల విద్యార్థి


హాకీ టోర్నీకి ఎంపికైన బీవీరాజు డిగ్రీ కళాశాల విద్యార్థి వై.కాశీవిశ్వనాథ రావును అభినందిస్తున్న ప్రిన్సిపల్, పీడీ

భీమవరం : సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ టోర్నమెంటుకు భీమవరం బీవీరాజు డిగ్రీ కళాశాల విద్యార్థి వై.కాశీవిశ్వనాథ రావు ఎంపికైనట్టు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జీవీ కుమార్ రాజు బుధవారం చెప్పారు. ఇటీవల నరసాపురం వైఎన్ కళాశాలలో జరిగిన హాకీ సెలక్షన్స్‌లో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ హాకీ జట్టుకు అతను ఎంపికయ్యాడని ఈనెల 8 నుంచి 12 వరకూ బెంగళూరు యూనివర్సిటీలో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొంటాడని కుమార్‌రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి కాశీవిశ్వనాథరావును ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్‌వీ శ్రీనివాస్, పీడీ కుమార్‌రాజు అభినందించారు.

14 నుంచి జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

నరసాపురం:

రుస్తుంబాదలో 25వ జాతీయ స్థాయి ఇన్విటేషన్ కప్ కబడ్డీ పోటీలు ఈనెల 14 నుంచి 18 వరకూ జరుగుతాయని పోటీల కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ చెప్పారు. బుధవారం రుస్తుంబాద కబడ్డీ స్టేడియం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పోటీల వివరాలు వెల్లడించారు. పురుషులు, మహిళల విభాగాల్లో పోటీలు ఉంటాయని వివరించారు. సింథటిక్ మ్యాట్‌లపై పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నరసాపురంలో జాతీయ స్థాయి పోటీలు పెట్టడం ప్రారంభించి 25 ఏళ్లు పూర్తయిందన్నారు. పురుషుల విభాగంలో మొదటి బహుమతి రూ.లక్ష, రెండో బహుమతి రూ.75వేలు, మూడో బహుమతి రూ.50వేలు, నాలుగో బహుమతి రూ.25వేలు ఇవ్వనున్నట్టు వెల్లడించారు. మహిళల విభాగంలోనూ ఇలాగే బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు. మొత్తం రూ.5 లక్షలు బహుమతులుగా అందిస్తున్నట్టు చెప్పారు.


పోటీల వివరాలు వెల్లడిస్తున్న కొత్తపల్లి జానకిరామ్ తదితరులు

30 జట్లు రాక.. ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.రంగారావు మాట్లాడుతూ పురుషులు, మహిళల విభాగాలలో వివిధ రాష్ట్రాల నుంచి 30 జట్లు వస్తున్నాయని చెప్పారు. అంతర్జాతీయ ఆటగాళ్లు, ప్రో కబడ్డీ ఆటగాళ్లు వస్తున్నారని వివరించారు. ప్రో కబడ్డీ ప్లేయర్లు గాయత్రి, గౌరి, శ్రీకాంత్‌రెడ్డి, మనోజ్‌కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ ఎన్‌వీఆర్ దాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ డి.శ్రీనివాస్, గోగులమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులు చినిమిల్లి నాని, యాదంరెడ్డి మహేష్, యదంరెడ్డి నాగేశ్వరరావు, ఒగ్గు సత్యనారాయణ, వర్ధినేని బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



నేత్రపర్వం.. ధనుర్మాస ఉత్సవం

ద్వారకాతిరుమల :

చినవెంకన్న క్షేత్రంలో బుధవారం ఉదయం జరిగిన ధనుర్మాస ఉత్సవం నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లు తొళక్క వాహనంపై కొలువుదీరి క్షేత్ర వీధుల్లో ఊరేగారు. ముందుగా ఆలయంలో ఉత్సవ మూర్తులను తొళక్క వాహనంపై ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. ఆ తరువాత మేళతాళాలు, మంగళవాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్ఛరణలు, గజసేవ మధ్య తిరువీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయ ప్రధాన కూడలిలో ఉన్న విలాస మండపంలో శ్రీవారిని, అమ్మవార్లను ఉంచి అర్చకులు విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు. – సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్లపల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు. – చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

- జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

- ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

- పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

- రాఖీ బంధం



- ఆప్యాయ పలకరింత



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



రైతు బతుకుల్లో... పాలు పొంగిస్తా!



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత